కర్నూలు | నంద్యాల
వార్త
12 మే 2025 సోమవారం పేజీలు 4

## జిల్లా వ్యాప్తంగా రౌడీషీటర్లకు, నేరచరితులకు కౌన్సెలింగ్



**నంద్యాల, మే 11, ప్రభాతవార్త ప్రతినిధి**
నంద్యాల జిల్లా ఎస్పి అధిరాజ్‌సింగ్‌రాణా ఆదేశాలమేరకు నంద్యాల జిల్లాలో నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసుస్టేషన్ల పరిధిలో నివసిసు న్న రౌడీషీటర్లు, నేరచరిత కలిగిన వ్యక్తులను ఆదివారం పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి మంచి ప్రవర్తన కొరకు కౌన్సె లింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ రౌటీషీటర్లు, నేరచరిత్ర కలిగిన వ్యక్తుల ప్రవర్తన, వారు నిర్వర్తించే పనులు, ప్రస్తుత వారి జీవనవిధానం పట్ల నిఘా ఉంచామన్నారు. రౌడీషీటర్లు దురుసుగా ఉంటూ మళ్లీ నేరానికి పాల్పడితే మంచి ప్రవర్తన కొరకు బైండోవర్ చేయడంతో పాటు కఠినచర్యలు తీసుకుంటామన్నారు. నేరప్రవృతి ని విడనాడి సమాజంలో మంచి పౌరులుగా జీవించాలని, పిల్లలకు ఆదర్శంగా ఉండేలా జీవించాలని తెలియజేశారు. నేరచరిత్ర కలిగి పోలీస్‌స్టేషన్లో షీట్ ఉన్న వ్యక్తుల ప్రస్తుత ఫోటోలను హిస్టరీషీట్‌లో పొందుపరుస్తామన్నారు. అలాగే వారివివరాలను, ఫోటోలను సిసిటిఎన్ఎస్‌లో నిక్షిప్తం చేస్తామన్నారు. పోలీసుల సూచనలను భేఖాతరు చేసి మళ్లీ నేరాలకు పాల్పడితే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు.

## మహానాడుపై.. సందిగ్ధత..!?

**నంద్యాల, మే 11, ప్రభాతవార్త ప్రతినిధి**
దేశంలో యుద్ధవాతావరణం నెలకొన్న నేపథ్యంలోటిడిపి మహానాడు నిర్వహణపై సందిగ్ధత నెలకొంది. మే 27న ఉంచి కడపలో జరగాల్సిన మహానాడును వాయిదా వేసేందుకు కుదింపుపై పార్టీనేతల చర్చలు కొనసాగుతున్నాయి. వాయిదా లేదా కుదింపుపై ఈనెల 14న నిర్ణం తీసుకోనున్నారు.పార్టీ అత్యున్నత వేదిక మహానాడు నిర్వహణపై టిడిపి అధిష్టానం తర్జనభర్జన పడుతోంది. గత ఏడాది ఎన్నికల కారణంగా మహానాడును భారీగా నిర్వహించలేదు. ఐదేళ్ల తర్వాత అధికారంలోనికి వచ్చినందుకు ఈ సారి ఘనంగా నిర్వహించు కోవాలని నిర్ణయించారు. మే 27, 28, 29 తేదీల్లో కడపలో జరిపేందుకు ఇప్పటికే సన్నాహాలు ప్రారంభించింది. అయితే ప్రస్తుతం దేశంలో యుద్ధవాతావరణం అలుముకున్న నేపథ్యంలో మహానాడును నిర్వహించాలా, వద్దా అని పునరాలోచనలో పడింది. పాకిస్తాన్‌తో సంక్షోభ సమయంలో దీని నిర్వహణ సరికాదని పార్టీలో కొందరు నేతలు అభిప్రాయపడుతుండడగా మరికొందరు వేడుకలను మూడురోజులు కాకుండ రెండులేదా ఒక్కరోజుకు కుదించి నిర్వహించాలని సూచిసు న్నారు. మహానాడుకు ఇంకా 15రోజులుపైగా సమయం ఉన్నందున ఈలోగా యుద్ధవాతావరణం చల్లబడితే యథావిధిగా నిర్వహించాలని పార్టీ పెద్దలు భావిస్తున్నారు. ఈనెల 14న జరిగే టిడిపి పొలిట్‌బ్యూరో సమావేశంలో మహానాడు నిర్వహణపై తుదినిర్ణయం తీసుకునే అవకాశముంది.




# పాకిస్తాన్ వైఖరి..అంతా కిరికిరి..!



- కాల్పుల విరమణ తాత్కాలికమేనా..
- 12వ తేదిన ఏం జరుగబోతోంది..
- పాక్‌పై యుద్ధం కోసం మాజీ సైనికులు సైతం సిద్ధం..
- పాకిస్తాన్‌లో ఇప్పటికైనా మార్పు వచ్చేనా..



"భారతదేశ సైనికులు చేపట్టిన ఆపరేషన్ సింధూర్ ప్రభావంతో పాకిస్తాన్ కాళ్లబేరానికి దిగొచ్చింది.. మేము ఇండియాతో యుద్ధం చేయలేమని అమెరికా అధ్యక్షులు ట్రంప్‌కు చేసిన చరవాణితో భంగపడింది.. ఇక ప్రధానమంత్రి నరేంద్రమోడీ ట్రంప్‌కు ఉన్న అనుబంధంతో ఆయన సూచన మేరకుకాల్పుల విరమణ ఒప్పందానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది.. దీంతో శనివారం నాడు పాకిస్తాన్‌లోని ముఖ్యమైన ఎయిర్ ఫోర్సు స్థావరాలనుమన దేశ సైనికులు పటాపంచలుగా కూల్చేసారు. దిక్కుతోచని స్థితిలో మన దేశంతో మధ్యవర్తిత్వం జరపాలని పాకిస్తాన్ ట్రంప్‌ను వేడుకుంది.. యుద్ధం చేసేందుకు పెట్రోల్ కూడా దొరకని పరిస్థితి పాకిస్తాన్‌కు ఏర్పడింది.. ప్రజల నుంచి యుద్ధంపై తీవ్ర నిరసన ఎదురైంది.. ప్రజల మద్దతులేకపోవడంతో పాకిస్తాన్ మన దేశంతో కాళ్లబేరానికి దిగొచ్చింది.. దీంతో శనివారం సాయంత్రం 5 గంటల నుంచి అమెరికా అధ్యక్షులు ట్రంప్‌విజ్ఞప్తి మేరకు మన దేశ ఆర్మీ కాల్పుల విరమణను తాత్కాలికంగా ప్రకటించింది.. ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ మాటలపైన నమ్మకం లేదు.. ఇప్పటికే యుద్ధ సన్నాహాల్లో పూర్తిగా మన దేశం మునిగి తేలింది.. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను స్వాధీనం చేసుకోవడమే లక్ష్యంగా మన దేశసైనికులు ముందుకు వెళ్లారు.. ఈ దశలో మన దేశ సత్తా చూసిన పాకిస్థాన్ యుద్ధం ఆపివేయండి మహాప్రభో అంటూ వేడుకోవడంతో తాత్కాలికంగా యుద్ధాన్ని మన ఆర్మీ పక్కన పెట్టింది"..

**కోసిగి, మే 11, ప్రభాతవార్త**

**పాక్ చెరనుండి కాశ్మీర్‌ను స్వాధీనం కోసం రంగం సిద్ధం:**
పాకిస్తాన్ ఆధీనంలో ఉన్న ఆక్రమిత కాశ్మీర్‌ను స్వాధీనం చేసుకునేందుకు భారతదేశ సైనికులు రంగం సిద్ధం చేసుకున్నారు..మరో రెండు, మూడు రోజుల్లోఅక్రమిత కాశ్మీర్‌ను స్వాధీనం చేసుకోవాలని పక్కాగా ప్లాన్ వేసుకుంది.. ఇందులో భాగంగానే ముందు పాకిస్థాన్ శక్తి సామర్థ్యాలను అంచనా వేసి మన ఆర్మీ తునాతునకలు చేసింది.. పాకిస్తాన్ ఆర్మీ బేస్ క్యాంపులను కూల్చివేసింది..ఎయిర్ ఫోర్సు ను ధ్వంసం చేసింది..పాక్ ఆర్మీ బంకర్లను కూడా నాశనంచేసింది..ఇక ఎల్‌ఓసి దగ్గర పాకిస్తాన్ ఆర్మీ బేస్ క్యాంపులను కూల్చివేసింది.. కాశ్మీర్‌లో చీటికి మాటికి వివాదం సృష్టిస్తున్న ఉగ్రవాదులను పూర్తిగా నిర్మూలించాలంటే ఆక్రమిత కాశ్మీర్‌ను స్వాధీనం చేసుకోడం తప్ప మరో మార్గం మన జవాన్‌లకు లేదు...ఈ పరిస్థితుల్లో పాకిస్తాన్ యుద్ధంపై చేసినవిజ్ఞప్తికి తాత్కాలిక కాల్పుల విరమణకు, ఆర్మీ అంగీకరించింది..కానీ ఇప్పటికే సైనికులకు, ఆర్మీ అధికారులకు ఆక్రమిత కాశ్మీర్‌ను స్వాధీనం చేసుకోవాలనిభారత ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది..ఈ మేరకు ఈ విషయాన్ని మన దేశానికి చెందిన ఒక ఆర్మీ అధికారి ధృవీకరించినట్లు తెలుస్తోంది..పిఓకేని స్వాధీనంచేసుకుంటే మనకు ఉగ్రవాదులసమస్య చాలామేరకు తగ్గిపోతుంది..

• వివరాలు 2లో

## అంజనీపుత్రుడి అంశం.. కోసిగి పుర పౌరుషం..!

- నాటి కౌసికపురమే నేటి కోసిగి..
- కొత్తగా పెళ్లైన జంటలు రథోత్సవంలో తప్పక పాల్గొనే ఆనవాయితీ..
- నేడు కోసిగయ్య రథోత్సవం..



మంత్రాలయం నియోజకవర్గంలోని కోసిగికి ప్రత్యేక చరిత్ర ఉంది. అంజనీపుత్రుడైన ఆంజనేయుడికి మారుపేరైన కోసిగి ప్రాంతంలో కోసిగయ్యగా పిలువబడుతూ ఆంజినేయుడు పూజలందు కుంటున్నాడు. ప్రతి సంవత్సరం వైశాఖ మాసం శుద్ధ పౌర్ణమి రోజు సాయంత్రం కోసిగిలో అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రజలు వేడుకలు జరుపుకుంటారు. ఇందులో భాగంగా సోమవారం సాయంత్రం కోసిగయ్య రథోత్సవాన్ని దేవదాయ ధర్మాదాయ శాఖాధికారులు ఘనంగా నిర్వహిస్తున్నారు. దీనికి సంబంధించిన చరిత్రను పూర్వీకులు తెలుపుతున్న ప్రకారం...

**కోసిగి, మే 11, ప్రభాతవార్త :** పూర్వం కౌసిక మహాముని తపస్సు చేసే నిమిత్తం ఈ ప్రాంతానికి వచ్చి ఇక్కడే ఉన్న కొండలో ఘోర తపస్సు చేశాడని, అందుకే ఈ కొండను కౌసిక కొండగా, అలాగే క్రింద ప్రాంతాన్ని కౌసికముని పురమని పిలిచేవారు. కాల క్రమేణ కౌసిక పురమే కోసిగిగా మారిందని గ్రామ పెద్దలు చెబుతున్నారు. అంతేకాక ఈ గ్రామానికి మరో ఇతిహాస కథను కూడ పెద్దలు చెప్పుకుంటారు. రామ, రావణ యుద్ధ సమయంలో మూర్ఛ పోయిన లక్ష్మణున్ని లేపేందుకు సంజీవని చెట్టును తెమ్మని రాముడు ఇచ్చిన ఆజ్ఞ మేరకు వెళ్లిన ఆంజి నేయుడు తిరుగు ప్రయాణంలో ఇక్కడ ఉన్న కొండ(కోసిగి) మీద కాస్త విశ్రాంతితీసుకున్నారని, అందుకే దీనిని కోసిగయ్యగట్టు అలాగే కోసిగయ్య కొండ అంటూ చివరికి కోసిగి ఊరు అని పిలిచేవారని తెలుపుతున్నారు..ముఖ్యంగా హనుమంతుడికి ప్రతిరూపాలైన వానరులు(కోతులు) ఎక్కువగా ఉండటం ద్వారా కూడా కోసిగిగా ప్రతీతి చెందిందని గ్రామస్థులు చెప్పుకుంటున్నారు. దీంతో ప్రతి సంవత్సరం వైశాఖ శుద్ధ పౌర్ణమి నాడు కోసిగయ్యకు రథోత్సవం నిర్వహించడం సంప్రదాయంగా మారిందని చెప్పవచ్చు.. ముఖ్యంగా ఆంజినేయస్వామికి ప్రతిరూపమైన కోసిగయ్య గుడి కూడా కోసిగిలో ఎన్నో ఏళ్ల క్రితమే నిర్మించారు.. అలాగే గ్రామాల్లో దాదాపు 60శాతం వరకు ప్రజలు ఏదో రూపకంగా కోసిగయ్య పేరునే తమకు పెట్టుకుని తమ భక్తిని చాటుకుంటున్నారు. అంతేకాక కొత్తగా పెళ్లి చేసుకున్న నూతన దంపతులు జంటగా ఈ రథోత్సవంలో పాల్గొని పూజలు నిర్వహిస్తే సంతాన ప్రాప్తి కలుగుతుందని ఇక్కడి భక్తుల విశ్వాసం. ఈ సందర్భంగా ఏలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సిఐ మంజునాథ్ ఆధ్వర్యంలో ఎస్ఐ హనుమంతరెడ్డి పోలీసు బందోబస్తు ను ఏర్పాటు చేస్తున్నారు. ఈ దేవాలయానికి సంబంధించి ఆదాయ వనరులైన వ్యాపార సముదాయాలు ఉన్నాయి.. వీటి నుండి అద్దెలను దేవాదాయశాఖ అధికారులై వసూలుచేస్తారు కానీ దేవాలయం మాత్రం అభివృద్ధికి నోచుకోలేదు..పురాతన కాలం నాటి కట్టడం అలాగే ఉంది దేవాలయం పాతబడినప్పటికి దేవాలయాన్ని నూతనంగా కట్టించేదుకు మాత్రం అధికారులు ముందుకు రావడం లేదు.. కానీ దేవాలయానికి వచ్చే ఆదాయాన్ని మాత్రం తీసుకుని వెళ్తారు.. గత 5 సంవత్స రాలుగా ఆలయానికి సంబందించి చైర్మన్ లేకపోవడంతో దేవాదాయ శాఖ అధికారులదే అంతా..మరీ ముఖ్యంగా ఈఆలయానికి కార్యానిర్వాహణాధి కారి అంటూ ప్రత్యేకంగా ఎవరిని నియమించకపోవడంతో సంవత్సరం కొకసారి అధికారులు మాత్రం మారుతుంటారు.. దీంతో ఈఆలయం కు వచ్చే ఆదాయమే చూస్తారు కానీ అభివృద్ధిని చూడడం లేదని గ్రామ పెద్దలు విమర్శిస్తునా న్నరు..

## అనుమానితులు సంచరిస్తే సమాచారం ఇవ్వండి

**- సీఐ రామలింగమయ్య**
**- ఆదోనిలో పోలీసుల విస్తృత తనిఖీలు**

**ఆదోనిలీగల్, మే11, ప్రభాతవార్త;**
భారత్-పాకిస్థాన్‌ల మధ్య నెలకొన్న తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఆదోనిలో ఆదివారం పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఆర్టీసీ బస్టాండు, రైలే వ్స్టేషన్, ప్రధాన కూడళ్లు, జనం రద్దీగా ఉండే ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు చేపట్టినట్లు సీఐ రామ లింగమయ్య, ఏఎస్ఐ శివరాముడు తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవారు ఎంతటివారినైనా వదిలే ప్రసక్తేలేదని చెప్పారు. ఆర్టీసీ బస్టాండు, రైల్వేస్టేషన్లలో ప్రయాణికుల బ్యాగులను తనిఖీ చేసినట్లు చెప్పారు. ఎవరైనా అనుమానితులు సంచరిస్తున్నట్లయితే తమకు వెంటనే సమాచారం అందించాలని సీఐ తెలిపారు. ఈ తనిఖీల్లో హెడ్ కానిస్టేబుల్ రాజశేఖర్‌తోపాటు పోలీసు సిబ్బంది చిన్నికృష్ణుడు, పోలీసులు పాల్గొన్నారు.



## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డి

**అవుకు, మే 11, ప్రభాతవార్తః**
నంద్యాల జిల్లా అవుకు గ్రామంలో ఇచ్చిన మాట ప్రకారం తమ సొంత నిధులు రూ.45 లక్షలతో 23 అడుగుల పొడవు, 11 అడుగుల వెడల్పుతో శ్రీభూలక్ష్మీ చెన్నకేశవస్వామి నూతన రథాన్ని తయారు చేయించిన ఇచ్చిన రుషి పండిట్ గ్రహిత స్వర్గీయ శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి కుమారుడు చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డి శ్రీచెన్నకేశవస్వామి తిరునాలను పురస్కరించుకొని నూతన రథానికి గణపతిపూజ పుణ్యాహావచనం నవగ్రహా పూజ ధాన్యధివాసం రథానికి ప్రాణప్రతిష్ట సంప్రోక్షణ రథాంగ హోమం, కలశాభిషేకం, పూర్ణహుతి మొదలైన పూజా కార్యక్రమాలు అవుకు గ్రామప్రజలతో కలిసి నిర్వహించిన గౌరవనీయులైన చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డి, రైతు సంఘం చల్లా అభిమానులు పాల్గొన్నారు.



## ఘోర రోడ్డు ప్రమాదాలకు అడ్డగా .. జాతీయ రహదారి..!

- కరివేన గ్రామంలో మరో రోడ్డు ప్రమాదం
- ఆర్‌టిసి బస్సు కారు ఎదురెదురుగా డీ..
- తీవ్రగాయాలైన కారు డ్రైవర్
- నల్లమల ఘాట్ రోడ్డులో ప్రాణాంతకమైన మలుపులతో ప్రమాదాలు
- ప్రాణా పాయం తప్పడంతో ఊపిరి పీల్చుకున్న ప్రయాణికులు



**ఆత్మకూరు, మే11, ప్రభాతవార్త:**
జాతీయ రహదారి అభివృద్ధి రాకతో అతి వేగం ప్రాణానికే ప్రమాదమే అంటూ ఘోర రోడ్డు ప్రమాదాలకు అడ్డగా మారుతున్న జాతీయ రహదారి .. ఆదివారం శ్రీశైలం వెళ్తున్న ఆర్టీసీ డిపో బస్సును ఎదురుగా వస్తున్న కారును ఢీకొట్టపోయి అదుపుతప్పి చెట్టును కారు ఢీకొట్టడంతో పెద్ద ప్రమాదం తప్పినట్లు అయింది.. బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు ప్రమాదం తప్పడంతో ఊపిరి పీల్చుకున్నారు..

గుంటూరు నుంచి కర్నూలు వెళ్తున్న కారులో ఇద్దరు వ్యక్తులు ప్రయాణం కొనసాగిస్తున్న నేపథ్యంలో కర్నూలు నుంచి శ్రీశైలం వెళ్తున్న ఆర్‌టిసి డిపో బస్సు ఆత్మకూరు పట్టణ చివారులోని లక్ష్మీ ప్రసన్న రైస్ మిల్ ఎదురుగా కర్నూలు గుంటూరు జాతీయ రహదారిపై ఆర్‌టిసి బస్సు కారు డికొట్టిన సంఘటన చోటు చేసుకుంది. మండల పరిధిలోని కరివేన గ్రామంలో నల్లకాల్వ గ్రామంలో ఆదివారం శ్రీ లక్ష్మీనరసింహాస్వామి జయంతి సందర్భంగా ఓ భక్తుడు ఇంటికి వెళ్తున్న క్రమంలో జాతీయ రహదారిపై వెళ్లే వాహనం అతి స్పీడ్‌గా వచ్చి ఆ భక్తుని డీ కొట్టింది. వేరు వేరు చోట్ల ఒకే రోజు రెండు ప్రమాదాలు జరిగాయి. కారు డ్రైవర్‌కు కంటికి బలమైన గాయం కావడంతో ఆత్మకూరు పోలీసులు 108 వాహనంలో ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లి చికిత్స నిర్వహించారు. నల్లమల ఘాట్ రోడ్డులో జాతీయ రహదారి రాకతో ప్రమాదాలకు అడ్డగా మారిందని పలువురు ప్రయాణికులు వాపోతున్నారు. ప్రాంణతమైన మలుపులు అతి వేగంతో వెళ్తాన్న వాహనలతో మృతి చెందిన సంఘటన మరవక ముందే మరో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి ప్రాణ హానీ జరగలేదు. ప్రాణాలతో కొట్టు మిటాడుతున్న విషయం మరవకముందే ఆదోని ప్రాంతానికి చెందిన 23మంది కలసి శ్రీశైలం వెళ్లి తిరుగు ప్రయాణంలో గత వారం రోజుల క్రితం ఆత్మకూరు మండల పరిధిలోని సిద్దాపురం చెరువు కట్ట వద్ద బొలెరో వాహనం బోల్తా పడి ఐదు మంది ప్రాణాలు విడిచిన సంఘటన ఇంక మరవలేదు. ఆదివారం ఉదయం 8గంటల సమయంలో శ్రీశైలం వెళ్తాన్న ఆర్‌టిసి బస్సును గుంటూరు నుంచి కర్నూలు వెళ్తాన్న కారు అతివేగంగా గుద్దడంతో ఎడమవైపు వెనుక, ముందు బాగంలో బస్సును డొకొట్టడంతో ఆర్‌టిసి డ్రైవర్ బస్సును అక్కడే నిలిపి వేయడం జరిగింది. ప్రమాదం జరిగిన బస్సును శ్రీశైలం తీసుకెళ్లకుండా ప్రయాణికులను మరో ఆర్‌టిసి బస్సులో శ్రీశైలం పంపించి ఆ బస్సును పోలీసు స్టేషన్‌కు తరలించారు. కారు అక్కడిక్కడే నుజు నుజు కావడంతో కారును తీసుకెళ్లే ప్రయత్నం కొనసాగిస్తున్నారు. నేషనల్ హైవే రాకతో నల్లమల ఘాట్ రోడ్డులో రోడ్డు ప్రమాదాలు అధిక మవుతున్నాయి. దీని అరికట్టాల్సిన బాధ్యత అధికారులపై ఎంతైన ఉందని చెప్పవచ్చు. రోడ్డు ప్రమాదాలు నివారించే విదంగా అతి వేగంపై డ్రైవర్‌లకు అవగాహన కల్పించాల్సిన అధికార యంత్రాంగం కనుచూపు మేర కనిపించడం లేదు. ఒక వైపు ప్రాణాలు పోతున్నాయి. వీటిన్నంటికి కారకులు డ్రైవర్లేనా అంటూ పలువురు ప్రయాణికులు వాపోతున్నారు. ఏదిఏమైన్నప్పటికి రోడ్డు ప్రమాదాలు నివారించే దిశగా అధికార యంత్రాంగం అడుగులు వేసి అధిక స్పీడ్‌తో వెళ్లే వాహనదారులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. నల్లమల ఘాట్ రోడ్డు నుంచి ఏదోఒక చోట ప్రమాదాలు జరుగుతునే ఉన్నాయి. ప్రస్తుతం జరిగిన రోడ్డు ప్రమాదంలో



ఎవరికి ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.
సంఘలన స్థలాని పరిశీలించిన ఆర్‌టిసి డిపో మేనేజర్ వినయ్ కుమార్... కారు ఆర్‌టిసి బస్సు కొట్టిన విషయం తెలుసుకున్న ఆత్మకూరు డిపో మేనేజర్ వినయ్ కుమార్ వెంటనే సంఘటన స్థలానికి చేరుకోని ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో శ్రీశైలం వెళ్లే ప్రయాణికులను మరో బస్సులో దగ్గర ఉండి పంపించారు. నుజ్జు నుజ్జు అయిన కారును పరిశీలన చేశారు. ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగకపోవడతో ఆర్‌టిసి అధికారులు, ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరానికి స్పందన

**బనగానపల్లె, మే 11, ప్రభాతవార్తః**
పట్టణంలోని పోలీస్ స్టేషన్ పక్కన బిగ్‌టివి ఛానల్ ఆధ్వర్యంలో శాంతిరాం ఆసుపత్రి సహకారంతో అనుభవజ్ఞులైన డాక్టర్లతో నిర్వహించిన రెండవ ఉచిత మెగా వైద్యశిబారానికి విశేష స్పందన లభించి ఈ మెగా వైద్యశిబిరానికి బనగానపల్లె ప్రభుత్వ ఖాజీ అబ్దుల్ ఉశేన్‌సాహేబ్ మరియు సిఐ ప్రవీణ్‌కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. ఈ వైద్యశిబిరంలో గుండె, కంటి, ఎలక్ట్రోకార్డియోగ్రామ్ (ఈసీజీ) ఎముకలు, కీళ్లు, నాయుళ్లు మరియు కండ రాల విభాగాలకు సంబంధించినటువంటి ప్రసిద్ధమైనటువంటి వైద్యులు విచ్చేసి 300 మందికిపైగా రోగులకు ఉచిత పరీక్షలు నిర్వహించి సలహాలు, సూచనలు ఉచిత మందులు అందజేశారు. ఈ వైద్యశిబిరంలో పాల్గొన్న వారికి దాతల సహకారంతో ఉచిత భోజనాలు ఏర్పాటుచేశారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న వారు మాట్లాడుతూ సమస్యలతో బాధపడుతున్న పేద ప్రజలు వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లకుండా ఇలాంటి మెగా వైద్యశిబిరాల్లో అనుభవజ్ఞులైన డాక్టర్లతో పరీక్షలు చేయించుకొని ఉచిత మందులు తీసుకొని అనారోగ్యాన్ని ఆరోగ్యకరంగా మార్చుకోవడానికి ఇలాంటి మెగా వైద్యశిబిరాలు ఎంతగానో ఉపయోపడతాయని వారు అన్నారు. ఈకార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు, ప్రజా సంఘాల నాయకులు యూత్ బ్లడ్‌గ్రూప్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# పాకిస్తాన్ వైఖరి..అంతా కిరికిరి..!

**(మొదటి పేజీ తరువాయి ) :** కాశ్మీర్‌కు ఎగువనున్న ఉగ్రవాదులు కొండమీద నుండి దిగువనున్న కాశ్మీర్‌లోకి బాంబులువేసి మూడు రోజులుగా అనేక మంది కాశ్మీర్ ప్రజలను పొట్టన పెట్టుకునా న్నరు.. ఉగ్రవాదుల పాకిస్తాన్ మిలటరీ దాడులతో ఎంతోమంది కాశ్మీరీలు గాయాలపాలయ్యారు.. కాశ్మీర్ శాశ్వత సమస్యకు పరిష్కారం పిఒకే స్వాధీనం తప్ప మరో మార్గం కనిపించడం లేదు.. **12న ఏం జరుగబోతోంది:** నేడు సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు పాకిస్తాన్ ఆర్మీ అధికారులతో మన ఆర్మీ అధికారులు చర్చలు జరుపుతునా న్నరు.. చర్చల అజెండా ఇప్పటి వరకుప్రభుత్వం ప్రకటించలేదు.. కానీ అనాధికారికంగా తెలిసిన విషయం ఏమిటంటే పాకిస్థాన్ ఆధీనంలో ఉన న్న ఆక్రమిత కాశ్మీర్ స్వాధీనమే ఏకైక అజెండా అనితెలుస్తోంది.. అలా అయితేనే పాకిస్తాన్‌తో చర్చలకు ముందుకు వెళ్దాం అని భారత ప్రభుత్వం నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది..ఉగ్రవాదులకు పాకిస్తాన్ సహాయం చేయకూడదని, ఉగ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలించాలని, పాకిస్తాన్ ఆదీనంలో ఉన్న ఆక్రమిత కాశ్మీర్‌ను అప్పజెప్పాల్సి ఉంటుందని ముఖ్యంగా ఉగ్రవాదుల స్థావరాలను ఖాళీ చేయించాలనే ప్రధాన అంశాలతో సోమవారం చర్చలు జరుగబోతున్నట్లు సమాచారం..ఇక సోమవారం జరిగే అజెండా అంశాలు విఫలమయితే పాకిస్తాన్‌తో మళ్లీ యుద్ధం మొదలవుతుందా..అనే ప్రచారం జరుగుతోంది..ఇక ఇప్పటికే రిట్టైర్డ్ సైనికులను యుద్ధంలో భాగస్వాములనుచేయాలని ప్రభుత్వం పిలుపునిచ్చింది.. మన నిబంధనలకు పాకిస్తాన్ అంగీకరించక పోతే కచ్చింతంగా 12 తర్వాత ఏ క్షణమైన యుద్ధం తిరిగి మళ్లీప్రారంభం అవుతుందని పలువురు నిపుణులు తెలుపుతునా న్నరు..

**కాల్పుల విరమణ తాత్కాలికమే?..**

పాకిస్తాన్ వైఖరి కిరికిరిగా మారింది.. కాల్పుల విరమణ తాత్కాలికమేనా అని ప్రజలు చర్చించుకుంటునా న్నరు.. రిటైర్డ్ మాజీ సైనికులతో, అధికారులతో ఇదే విషయమై ఎక్కువ మంది సైనిక అధికారులు వెలిబుచ్చిన అభిప్రాయం ఏమిటంటే పాకిస్తాన్ తన వక్రబుద్ధి మార్చుకోదు.. ఎప్పుడు మన దేశం పైనేతనకి కోపం ఎక్కువ.. పాకిస్తాన్‌ను ఉగ్రవాదులు పరిపాలిస్తున్నారు.. వారు చెప్పినట్లే పాకిస్థాన్ ఆర్మీ, పాలకులు మాట వినాలి.. కాల్పుల తాత్కాలికవిరమణ అనేది జస్ట్ ఆటవిడుపు లాంటింది..

## చలో సిద్దేశ్వరంను విజయవంతం చేయండి

– రాయలసీమ సాగునీటి సాధన సమితి నాయకులు మహేశ్వరరెడ్డి



**నంద్యాల, మే 11, ప్రభాతవార్త ప్రతినిధి**

సిద్వేశ్వరం అలుగుసాధన కోసం జరిగే ఉద్యమంలో ప్రజలందరు భాగస్వామ్యులు కావాలని రాయలసీమ సాగునీటి సాధనసమితి నాయకులు మహేశ్వరరెడ్డి పిలుపునిచ్చారు. సిద్దేశ్వరం అలుగు ప్రజాశంఖుస్థాపన 9వ వార్షికోత్సవం సందర్భంగా సంగమేశ్వరం దగ్గర ఈనెల 31న జరిగే ప్రజా బహిరంగసభ విజయవంతానికి ఆదివారం కొత్తపల్లి మండలంలోని పెద్దగుమ్మడాపురం, ముసలిమడుగు, ఎదురుపాడు, యం.లింగాపురం, గోకవరం, తదితర గ్రామాలలో రాయలసీమ సాగునీటిసాధన సమితి నాయకులు ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీశైలం ప్రాజెక్టు కోసం భూములు త్యాగం చేసిన నిర్వాసితులకు ఇంకా ఇప్పటివరకు న్యాయం జరుగలేదని విమర్శించారు. రిజర్వాయరు ఎగువన చేరిన మునకగ్రామాల ప్రజల తాగు, సాగునీటికై ఏర్పాటుచేస్తామన్న ఎత్తిపోతల పథకాల నిర్మాణాలను ఇప్పటివరకు చేపట్టలేదన్నారు. ఇదేనా భూములు కోల్పోయిన నిర్వాసితులకు ఇచ్చే బహుమానం అని ఆవేదన వ్యక్తం చేశారు. జిఓనెంబరు 98ద్వారా ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం చిత్తశుద్ధితో కార్యాచరణ చేపట్టలేదని ఇదికాదా రాయలసీమ పట్ల పాలకుల వివక్షతకు నిదర్శమని విమర్శించారు. ఉన్న ఎత్తిపోతల పథకాలకు నీరు అందాలంటే శ్రీశైలం రిజర్వాయరులో 854 అడుగుల కంటె దిగువకు నీటిని తోడేసి ఇక్కడ ప్రజలకు బురదను మిగిల్చుతున్నారని తీవ్రంగా విమర్శించారు. రాయలసీమకు సాగునీటిహక్కులు ఉన్నప్పటికీ వాటిని కాపాడుకునేందుకు సరియైన ప్రాజెక్టుల నిర్మాణాలను గాలికొదిలేసిన ప్రభుత్వం అమరావతిలో వేల కోట్లు ఖర్చుపెడుతూ రాయలసీమను ఎండగడ్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం వెయ్యికోట్ల నిధులతో సిదేశ్వరం అలుగునిర్మాణం చేపడితే 60టిఎంసిల నీరు నిల్వ ఉండి రాయలసీమలో తాగు, సాగునీటి కష్టాలను తీర్చవచ్చునని రాయలసీమ సమాజం కోరుకుంటుంటే ప్రభుత్వం మాత్రం అమరావతి, పోలవరం మీదనే కేంద్రీకృతమై ఉందని విమర్శించారు. ప్రజలందరు తమహక్కుల కోసం గళం విప్పాలని, అందులో భాగగా సంగమేశ్వరంలో ఈనెల 31న జరిగే బహిరంగసభలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సమితి నాయకులు భాస్కరరెడ్డి, మనోజ్, విష్ణువర్ధన్‌రెడ్డి, మూసాకలిముల్లా, అయ్యపురెడ్డి, చెన్నయ్య, శ్రీరాములు, సుబ్బరాయుడు, స్వామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయఅనురాగాలకు నిలయంగా మారిన పూర్వవిద్యార్థుల ఆత్మీయసమ్మేళనం



**రుద్రవరం, మే 11, ప్రభాతవార్త**

మండలకేంద్రమైన రుద్రవరం కన్యకాపరమేశ్వరి జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో 2002నుంచి 2007వరకు విద్యను అభ్యసించిన పదవతరగతి విద్యార్థులు ఆదివారం నిర్వహించిన పూర్వవిద్యార్థుల ఆత్మీయసమే ్మళనం ఆత్మీయ అనురాగాలకు నిలయంగా మారింది. ఒక చోట కలిసి చదువుకున్న విద్యార్థులంతా ఎవరు ఏమి చేస్తున్నారు, ఎక ్కడ ఉన్నారు, తదితర యోగక్షేమాలు తెలుసుకుని కొన్ని గంటల పాటు ఆనందంలో మునిగిపోయారు. సుమారు 18 సంవత్సరాల తర్వాత ఒక చోటి పూర్వపువిద్యార్థుల్లో చోటుచేసుకున్న ఆనందం అవధులు లేకుండ పోయింది. ముఖ్యఅతిథులుగా కార్యక్రమానికి హాజరైన ఉపాధ్యాయులను సాదరంగా ఘనంగా ఆహ్వానించి జ్యోతిప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. గతజ్ఞాపకలను గుర్తుచేసుకుంటూ గురువులకు ధన్యవాదాలు తెలుపుతూ క్రమశిక్షణకు మాత్రం వీడలేదని నిరూపించారు. ఈ సందర్భంగా పూర్వపు విద్యార్థులు మాట్లాడుతూఆత్మీయకలయికకు వచ్చిన విద్యార్థినీ విద్యార్థులు ఒక చోట కలవడం పూర్వజన్మ పుణ్యఫలంగా భావిస్తున్నామన్నారు. విద్యను అభ్యసించే సమయంలో చేసిన అల్లరిచేష్టలు, గురువులతో చేసిన తెలిసి తెలియని చేష్టలతో విద్యను అభ్యసించి పలురంగాల్లో స్థిరపడి జీవనంసాగిస్తూ ఇలా కలవడం సంతోషకరమైన దినంగా పేర్కొన్నారు. మనతో పాటు మనకంటె ముందు విద్యను అభ్యసించిన విద్యార్థులందరు పూర్వవిద్యార్థుల ఆత్మీకలయిక సమ్మేళనాన్ని నిర్వహించుకుని గతజ్ఞాపకాలను గుర్తుచేసుకుని సంతోషాన్ని పొందాలని సూచించారు. కల్మషం లేని హృదయాలతో విద్యార్థులు అన్ని విషయాలు తెలుసుకుని అందరు బాగుండాలని భవిష్యత్తులో ఇలాంటి సమ్మేళనంలో మళ్లీ కలవాలని ఆకాంక్షిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గతంలో విద్యను బోధించిన ఉపాధ్యాయబృందం, ప్రస్తుత పాఠశాల ప్రదానోపాధ్యాయుడు సుబ్బరాయుడు, ఆర్యవైశ్యసంఘం తరపున పెరుమాళ్ల నరసింహయ్య, విద్యార్థుల భర్తలు, బార్యలు, పిల్లలు పాల్గొన్నారు.

## 22న వెంకటగిరి శ్రీ గిడ్డాంజినేయ స్వామి రథోత్సవ వేడుకలు

– ఉత్సవాలకు కోట్ల సూర్య రాక

**కోడుమూరు,మే 11, ప్రభాతవార్త ః** కోడుమూరు మండలం వెంకటగిరి గ్రామంలో వెలసిన శ్రీ గిడ్డాంజినేయ స్వామి రథోత్సవ వేడుకలను ఈ నెల 22వ తేది సాయంత్రం వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్తలు తెలిపారు. ప్రతి ఏటా జరిగే స్వామి వారి జయంతి ఉత్సవాలను ఈ ఏడాది కూడా ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను సర్వం సిద్ధం చేశామన్నారు. ఈ నెల 20 వ తేదిన మంగళవారం వైశాఖ,బహుళ సప్తమిలు శతషనక్షత్రయుక్త తులాలగ ్నంన సాయంత్రం 5.00 గంటలకు విష్వక్సేసన పూజ,పుణ్యాహవాచనం స్వామికి నివేదన,మంగళహారతి,తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలతో స్వామి ఉత్సవాలను ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే 21న బుధవారం వ వైశాఖ బహుళ నవిమి ఉదయం 6 గంటల నుంచి 7గంటల వరకు స్వామి వారికి పంచామృతాభిషేకం,8.00 గంటలకు ఆకు పూజ అలంకరణ,9.00గంటల నుంచి 12.00 గంటల వరకు సహస్రనామార్చన,నివేదన,తీర్థ ప్రసాద వితరణ,సాయంత్రం 5.00 గంటల నుంచి రాత్రి 10.00 గంటల వరకు అర్చన,నివేదన మంగళహారతి,తీర్థ ప్రసాద వితరణలుంటాయన్నారు. అదే విధంగా 22వ తేది గురువారం ఉదయం వైశాఖ బహుళ దశమిలు పూర్వాభాద్ర నక్షత్రంలో 6.00 గంటలకు స్వామి వారికి పంచామ ృతాభిషేకం,ఆకుపూజ,అలకరణ,ఉదయం 9.00 గంటల నుంచి 12.00 గంటల వరకు సహస్రనామార్చన,నివేదన,తీర్థ ప్రసాద వితరణలుంటాయన్నారు. సాయంత్రం తులాగ్నంలో స్వామి వారి రథోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నామన్నారు. ఉత్సవాల సందర్భంగా ప్రతి రోజు దాతల సహాయర్థంతో భక్తులకు అన్నదానం కార్యక్రమాలుంటాయన్నారు. ఈ ఉత్సవ వేడుకలకు మాజీ కేంద్ర మంత్రి,డోన్ శాసన సభ్యులు కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి హాజరవుతారని నిర్వాహకులు తెలిపారు. ఈ వేడుకలకు జిల్లా నలుమూలల నుంచి భక్తులు భారీగా తరలొచ్చి స్వామి వారిని దర్శించుకుంటారన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు కృషిచేద్దాం



**కర్నూలు హాస్పిటల్, మే 11, ప్రభాతవార్తః** పర్యావరణ పరిరక్షణ కోసం స్పోర్ట్స్ అథారిటి అఫ్ ఆంధ్రప్రదేశ్ వారు గత 12 వారాలుగా సైక్లింగ్ కార్యక్రమాన్ని నిర్వహించడం శుభపరిణామని కర్నూలు జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు హరినాధ్ చౌదరి అన్నారు. ఆదివారం జిల్లా కోర్టు ప్రాంగణంలోని బార్ అసోసియేషన్ కార్యాలయం నుంచి శాయి జిల్లా బార్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో సైక్లోదన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర ్బంగా హరినాధ్ చౌదరి మాట్లాడుతూ ప్రతి మనిషి ఫిట్‌గా ఉండాలంటే ప్రతిరోజు కొంత సమయం సైక్లింగ్ చేయడానికి అలవర్చుకోవాలన్నారు. ఫిట్‌గా ఉంటేనే ఆరోగ్యంగా పదిలంగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో శాయి కర్నూలు సెంటర్ ఇంచార్జీ చంద్రశేఖర్, కర్నూలు జిల్లా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, స్పోర్ట్స్ సె క్రెటరీ సుధాకర్, హ్యాండ్ బాల్ కోచ్ జథిన్, జిల్లా హ్యాండ్‌బాల్ సంఘం కార్యదర్శి డాక్టర్ రుద్రరెడ్డి తది

## ఘనంగా లక్ష్మీనరసింహస్వామి జయంతి వేడుకలు

**రుద్రవరం, మే 11, ప్రభాతవార్త**



మండలకేంద్రమైన రుద్రవరం సమీపంలో నల్లమల అటవీప్రాంతంలో వెలసి కోరిన కోరికలు తీర్చి భక్తులకు కొంగుబంగారమై గత కొన్ని వందల సంవత్సరాల క్రితం వెలసిన దొర్వెలక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో లక్ష్మీనరసింహస్వామి జయంతి వేడుకలను ఆలయ నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే నరసింహస్వామి జయంతి సందర్భంగా స్వామికి ప్రత్యేకాబి .షేకార్చనలు జరిపారు. దర్శనార్థం వచ్చిన భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కానాల ఈడిగెనరసింహులు, గాంతిబండల శ్రీనివాసులు కుటుంబసభ్యులు పాల్గొని ప్రత్యేకపూజా కార్యక్రమాలను నిర్వహించారు.

## విజ్ఞానం వైపు మళ్లించేందుకే వేసవి శిబిరం..



**కోసిగి, మే 11, ప్రభాతవార్త**

విద్యార్థులను విజ్ఞానం వైపు మళ్లించేందుకే వేసవి విజ్ఞాన శిబిరం ఏర్పాటు చేసినట్లు కోసిగి గ్రంధాలయ అధికారి దుళ్లయ్య, అన్నారు..గత పక్షం రోజుల నుండి ప్రారంభమైన వేసవి శిక్షణా శిబిరంలో భాగంగా ఆదివారం కోసిగి గ్రంధాలయంలో విజ్ఞాన కార్యక్రమాలను నిర్వహించారు.. ఈ సందర్భంగా లైబ్రేరియన్ దుళ్లయ్య మాట్లాడుతూ ఈ వేసవి విజ్ఞాన శిబిరంలో కథలు, కథనాలు, సృజనాత్మక కృత్యాలు, నేర్పించడం జరుగుతుందన్నారు.. ఆంధ్రప్రదేశ్ పౌర గ్రంథాలయశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ వేసవి శిబిరంలో విద్యార్థులకు విజా ్ఞనాన్ని అందించే దిశగా కార్యక్రమాలను చేపట్టడం జరగుతుందన్నారు..ముఖ్యంగా ఈ శిబిరంలో పుస్తక పఠనం, కథలు వినుట, పుస్తక సమీక్షలు, పెద్దల నుంచి విన్న అముద్రత కథలు చెప్పడం, చిత్రలేఖనం, పేపర్ ఆర్ట్స్ వంటి సృజనాత్మక కార్యక్రమాలు ప్రతి రోజు ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.. కావున విద్యార్థులందరూ ఈ వేసవి శిబిరాలకు హాజరై సృజనాత్మకతను పెంపొందించుకునే విధంగా ఉపాధ్యాయుఉ, తల్లిదండ్రులు విద్యార్థులను ప్రొత్సాహించాలని కోరారు..

## గిరిజన వీరసైనికా. . .మాగుండెల్లోనే ఉంటావిక

– మురళినాయక్ త్యాగం దేశానికి స్పూర్తి

– దేశం కోసం దేశంతోనే మురళినాయక్ వీరమరణం



**నంద్యాల, మే 11, ప్రభాతవార్త ప్రతినిధి**

గిరిజన వీర మురళినాయక్‌కు గిరిజననేతలు ఆదివారం ఘనంగా నివాళులర్పించారు. గిరిజన ప్రజాసమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు రాజునాయక్, వైకాపా ఎస్‌టి ఎసల్ జోనల్‌ఇంచార్జి బిలావత్‌శంకర్‌నాయక్, ఆల్‌ఇండియా బంజారాసేవాసంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బాలనాయక్,నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ నంద్యాల జిల్లా అధ్యక్షులు సుంకన్న, విశ్రాంత రైల్వే ఉద్యోగి హత్తినాయక్, మాజీ కౌన్సిలర్ అనిల్ అమృతరాజు, గిరిజనసంఘాల నేతలు నివాళులర్పించారు. అనంతరం సంఘనేతలు మాట్లాడుతూ పాక్ ముష్కరుల దాడిలో మరణించిన వీరగిరిజన జవాన్ మురళినాయక్ తమ గుండెల్లోనే ఉంటారని అన్నారు. మాజీ ఎంఎల్‌ఏ శిల్పారవిచంద్రకిషోర్‌రెడ్డికి చెందిన వైకాపా కార్యాలయంలో గిరిజనసంఘాల నేతలు ఘనంగా నివాళులర్పించారన్నారు. ఆయన పవిత్రఆత ్మకు శాంతి కలగాలని రెండునిమిషాలు మౌనం పాటించామన్నారు. మురళినాయక్ పోరాటం ప్రతి పౌరునికి స్పూర్తి అన్నారు. దేశప్రజలు బాగుండాలని పోరాటం చేసి కుటుంబానికి దూరమయ్యారన్నారు. దేశం కోసం వీరమరణం పొందిన మురళినాయక్ కుటుంబాన్ని కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకుని వారికి అండగా నిలవాని వారు ప్రభుత్వాలను కోరారు.

## వైభవంగా పార్వతి పరమేశ్వరుని కళ్యాణం

**కొత్తపల్లె, మే 11, ప్రభాతవార్తః**



కొత్తపల్లె మండలం గువ్వలకుంట్ల గ్రామంలోని శివాలంలో ఈశ్వరస్వామి తిరునాల పురస్కరించుకొని శనివారం అర ్ధరాత్రి పార్వతి పరమేశ్వరుని కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ముందుగా దేవతామూర్తులను ప్రత్యేక అలంకరణతో అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. వేదమంత్రోధారణతో భజంత్రిలతో వైభవంగా కళ్యానం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి కళ్యాణాన్ని తిలకించారు.

## పూర్వపువిద్యార్థుల అపూర్వ సమ్మేళనం

– అనారోగ్యంతో ఉన్న మిత్రునికి రూ.30వేలు ఆర్థికసహాయం అందించిన 2001-02బ్యాచ్ పదోతరగతి పూర్వపువిద్యార్థులు..



**వెల్దుర్తి,మే11,ప్రభాతవార్త :** వెల్దుర్తి జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో చదివిన 2001-2002బ్యాచ్‌కు చెందిన పూర్వపువిద్యార్థులు దాదాపు 24 సంవత్సరాల తర్వాత ఒక్కటయ్యారు.స్థానిక జిల్లాపరిషత్ బాలుర ఉన్నతపాఠశాల(ప్రస్తుతం)లో ఆదివారం పూర్వపువిద్యార్థుల అపూర్వసమ్మేళనం నిర్వహించారు.నాటి జ్ఞాపకాలు గుర్తుచేసుకున్నారు.ఒకరికొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.నాటి గురువులైన క్రిష్ణవేణి,పద్మశ్రీ,ఫాతిమా, శోభాదేవి,రేవతి, సంధ్యారాణి, యల్.జి.బేత _ మ్మ,వెంకటేశ్వర్లు,రఫీక్,విశ్వేశ్వరయ్య,నాగన్న,సాంబశివలను సాదరంగా ఆహ్వానించి శాలువ,పూలమాలలతో సన్మానించి వారి ఆశీర్వాదాలు పొందారు.తనతోపాటు చదువుకొని అనారోగ్యానికి గురైన మిత్రుడు చెన్నకేశవులకు పూర్వపువిద్యార్థులు రూ.30వేలు నగదు ఆర్థికసహాయంగా అందించారు.ఈ కార్యక్రమంలో పూర్వపువిద్యార్థులు షాకీర్,రఘు,యూనస్, ఖాదర్,రఫీ,తేజ,బన్నురఫీ,గఫార్,రాయల్‌మీల్స్ కేశవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీపావన లక్ష్మినరసింహాస్వామి జయంతి వేడుకలు



**ఉయ్యాలవాడ, మే 11, ప్రభాతవార్తః** మండల పరిధిలోని ఆర్ పాంపల్లె గ్రామంలోని ఊరి చివరిలో వెలసిన శ్రీపావన లక్ష్మినరసింహాస్వామి వేడుకలు ఆదివారం ఘనంగానిర్వహించినట్లు పురోహితులు తంబళ్ళ నరసింహయ్యాచారి తెలిపారు. ఈసందర ్బంగా ఆయన మాట్లాడుతూ పాంపల్లె గ్రామంలో వెలసిన శ్రీపావన లక్ష్మినరసింహాస్వామి ఎంతో మహిమగల దేవుడు చాల చరిత్ర గలదని ఆయన అన్నారు. ఉదయాన్నే నరసింహాస్వామి చేత కేక్ కటింగ్‌చేసి జయంతి వేడుకలు ప్రారంభించారు. ఉదయం నుంచి మహిళలు ప్రజలందరు కలిసి ఎంతో నిష్టతో ఉపవాసాలు ఉండి భక్తిశ్రద్దలతో కాయకార్పూరం సమర్పించి పూజలు నిర వ్వహించారు. ఇక్కడికి వచ్చిన భక్తులకు పురోహితులు తీర్థప్రసాదాలు ఇచ్చి భోజన సదుపాయాలు కల్పించడం జరిగింది. ఈకార్యక్రమంలో గుడి పురోహితుడు ప్రహ్లాదుడు, నరసింహా, నరసయ్య, గ్రామపెద్దల సద్దల శేఖర్‌రెడ్డి, మద్దూరి రామకృష్ణారెడ్డి, కపురం శ్రీనివాసరెడ్డి, హాఫీజ్, గగణసింధు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## యూటిఎఫ్ ఆధ్వర్యంలో కంటి వైద్యశిబిరం



**బనగానపల్లె, మే 11, ప్రభాతవార్తః**

పట్టణంలోని కస్బా ప్రాథమిక పాఠశాలలో నంద్యాల యూటిఎఫ్ ఆద్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్యశిబిరం బనగానపల్లె మండలం యూటిఎఫ్ అధ్యక్షులు ఎన్ ప్రసాద్ ప్రధానకార్యదర్శి ఎం వెంకటేశ్వర్లు అధ్వర్యలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి శ్రీమీనాక్షి రెటినా అండ్ కంప్లిట్ ఐ కేర్ వైద్యురాలు శ్రీమతి డాక్టర్ బివి క్రాంతి వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈసందర ్బంగా ఆమె అక్కడికి వచ్చిన రోగులను పరిక్షించి అన్నిరకాల కంటి సమస్యలకు వచ్చే వ్యాధులకు పరిస్కారం మరియు ఉచిత మందులను పంపిణి చేశారు. షుగరు వ్యాధి గ్రస్థులకు వచ్చే కంటి సమస్యలు నరాలకు శస్త్ర చికిత్సలు, అత్యాధునిక మిషన్ ద్వారా చికిత్స చేయబడునని తెలిపారు. అంతేకాకుండా బనగానపల్లె లెజర్ రెటినా డిటార్చ్‌మెంట్ సమస్యకుఅపరేషన్ సౌకర్యం కలదుని కంటి నరములు స్కానింగ్ చేయబడునని కంటి నరాలకు ఇంజక్షన్ లెజర్లు చేయబడునని కష్టతరమైన శుక్ల అపరేషన్లు చేయడం, అద్దాలు అమర్చడం కంటి దెబ్బతగిలినప్పుడు అత్యవసర చికిత్సలుఅందిచబడునని తెలిపారు. అంతేకాకుండా నీటి కాసుల నిర్ధారణ మరియుచికిత్సచేయబడునని కట్టు, కుట్టు, మత్తు సూది లేకుండా అధునాతన పద్దతుల్లో నంద్యాలలో మున్సిపల్ అఫీసు ఎదురుగా మీనాక్షిరెటినా అండ్ కంప్లిట్ ఐ కేర్ నందు చికిత్సలు, శస్త్రచికిత్సలు అందించబడునని తెలిపారు. ఈకార్యక్రమంలో యూటిఎఫ్ నంద్యాల జిల్లా అధ్యక్షులు టివి వరప్రసాద్, సహాధ ్యక్షులు సత్యప్రకాష్, జిల్లా కార్యదర్శి అరవింద్, మండల అద్యక్షులు ఎన్ ప్రతాప్, ప్రధాన కార్యదర్శి ఎం వెంకటేశ్వర్లు, సహాధ్యక్షులు సి కృష్ణయ ్య, గౌరవ అధ్యక్షులు సుధాకర్, జిల్లా కౌన్సిలర్లు ఎన్ సతీష్, పూజారి శ్రీనివాస్, యూటిఎఫ్ కార ్యకర్తలు వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రవ్వలకొండపై నరసింహా జయంతి స్వాతి వేడుకలు

**బనగానపల్లె, మే 11, ప్రభాతవార్తః**



బనగానపల్లె పట్టణ శివారులో ఉండే రవ్వలకొండ మీద వెలసిన శ్రీశ్రీశ్రీ చెంచులక్ష్మి సమేత భావన నరసింహాస్వామి దేవస్థానం నందు ఆదివారం నరసింహాస్వామి మరియు స్వాతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.దేవస్థాన వ్యవసా ్థపక అధ్యక్షులు ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు దర్మకర్త నిరా ్మణ కర్త, విశ్వహిందూ ప్రచారకులు ప్రధాన అర్చకులు అయిన బాలిశెటి ్ట భావన నరసింహామూర్తి ఉదయం నుండి స్వామి వారిక సుప్రబాతం సేవా, తులసి దళాలతో అర్చనలు అభిషేకాలు, ఆకుపూజ కుంకుమార్చనలు మరియు ప్రత్యేక పూజలు స్వయంబు శివలింగానికి నవనరసింహులు, నవగ్రహాలు, పుట్టుశిలకు బ్రహ్మంగారికి నాగులకు పూజలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. స్వామివారి జయంతి స్వాతి వేడుకల సందర్భంగా భక్తులు స్వామివారిని దర్శించుకొని స్వామి కృపకు పాత్రులయ్యారని ఆయన తెలిపారు. అనంతరం అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు.

## ఛలో సిద్దేశ్వరంను విజయవంతంచేయండి



**కొత్తపల్లె, మే 11, ప్రభాతవార్తః** ఈనెల 31న నిర్వహించే ఛలో సిద్దేశ్వరంను విజయవంతంచేయాలని, సిద్దేశ్వరం అలుగు సాధన కోసం జరిగే ఉద్యమంలో ప్రజలందరు భాగస్వాములు కావాలని రాలయసీమ సాగునీటి సాదన సమితి నాయకులు మహేశ్వర్‌రెడ్డి పిలుపునిచ్చారు. సిద్దేశ్వరం అలుగుప్రజా శంకుస్థాపన 9వ వార్షికోత ్సవాన్ని విజయవంతం చేయాలని పెద్ద గుమ్మాపుడాపురం, ముసలిమడుగు ఎదురుపాడు, ఎం లింగాపురం, గోకవరం తదితర గ్రామాల్లో రాయలసీమ సాగునీటి సాధన సమితి నాయకులు ఆదివారం ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర ్బంగా ఆయన మాట్లాడుతూ సంగమేశ్వరం వద్ద మే 31న జరిగే ప్రజా బహిరంగ సభ విజయవంతం చేసేందుకు మండలంలోని రాయలసీమ జిల్లాలోని రైతులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. శ్రీశైలం ప్రాజెక్టుకోసం భూములు త్యాగంచేసిన నిర్వాసితులకు ఇంకా ఇప్పటి వరకు న్యాయం జరగలేదని విమర్శించారు. కేవలం రూ.1000 కోట్ల నిధులతో సిద్దేశ్వరం అలుగు నిర్మాణం చేపడితే 60 టిఎంసి నీరు నిల్వ ఉండి రాయలసీమలో తాగు, సాగునీటి కష్టాలను తీర్చవచ్చున్నారు. ఈసమావేశంలో సమితి నాయకులు భాస్కర్‌రెడ్డి, మనోజ్, విష్ణువర్థన్‌రెడ్డి, ముసా కలిముల్లా, అయ్యపురెడ్డి, చెన్నయ్య, శ్రీరాములు, సుబ్బరాయుడు, స్వామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కరోనా సందర్భంగా రద్దుచేసిన ప్యాసింజర్,ఎక్స్‌ప్రెస్ రైళ్లను తక్షణమే పునరుద్ధరించాలి

**- నందాల-రేణిగుంట డెమో రైలును సరైన సమయానికి చేరుకునేలా మార్పులు చేయాలి : సిపిఐ నాయకులు**

**నంద్యాల, మే 11, ప్రభాతవార్త ప్రతినిధి**

ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాల్లో కరోనా సందర్భంగా రద్దు చేసిన ప్యాసింజర్ రైళ్లను, ఎక్స్‌ప్రెస్ రైళ్లను తక్షణమే పునరుద్ధరించాలని, నంద్యాల రేణిగుంట డెమో రైలును సరైన సమయానికి చేరుకునేలా మారు ్ప చేయాలని కోరుతూ రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి.ఫరూక్‌కు ఆదివారం వినతిపత్రం నంద్యాలలో సిపిఐ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు, జిల్లా సహాయకార్యదర్శి ఎస్.బాబాఫక్రుద్దీన్, ఆంధ్ర ప్రదేశ్ రైతుసంఘం జిల్లా కార్యదర్శి జి.సోమన్నలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు మాట్లాడుతూ రాయలసీమ నిరంతరం కరువు కాటకాలతో అత్యంత వెనుకబడిన జిల్లాలో పూర్వ ఆంధ్రప్రదేశ్ రాజధాని కర్నూలు నుంచి నేటి రాజధాని విజయవాడ కోస్తా ప్రాంతాలకు సౌకర్యంగా ఉండేవిధంగా నడుస్తున్న రైళ్లను కరోనా సందర్భంగా రద్దు చేయడం ద్వారా నాలుగు సంవత్సరాలు గడిచినా తిరిగి పునరుద్ధరించకపోవడంతో ప్రతి నిత్యం విధులు నిర్వహించే ఉద్యోగులు, చిరువ్యాపారులు, వ్యాపారస్తులు, చదువుకునే విద్యార్థులు చిరు ఉద్యోగాలు చేసుకునే



యువకులు, రైతులు, వ్యవసాయకూలీలు పేద ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రోడ్డు సౌకర్యం సరిగా లేనందున ప్రజల సౌకర్యం కోసం రైళ్లను తక్షణమే పునరుద్ధరించి సౌకర్యం కలిగించాలని కోరారు. హుబ్లీ-విజయవాడ రైలునెంబరు 17329, విజయవాడ-హుబ్లీ రైలు నెంబరు 17330, బెంగళూరు కంటోన్మెంట్ విజయవాడ నెంబరు 56504, విజయవాడ బెంగళూరు కంటోన్మెట్ రైలు నెంబరు 56503, ప్యాసింజరు రైలును పాతసమయానికే కొనసాగించాలన్నారు. గుంతకలు ్ల-కర్నూలు రైలును గుంతకల్లు ప్యాసింజరు రైలును పునరుద్ధరించి పాత సమయానికే నడపాలని, గుంటూరు నంద్యాల-తిరుపతి 17261/17262 రైలును చిత్తూరు వరకు పొడిగించాలని, నంద్యాల నుంచి వయా డోన్ మీదుగా ప్రస్తుతం కర్నూలు వరకు నడుస్తున్న రైలునెంబరు77210ని అనంతపురం వరకు పొడిగించి పూర్వరాజధాని కర్నూలు నుంచి మచిలీపట్నం రైలునెంబరు 070768, మచిలీపట్నం నుంచి కర్నూలుకు రైలునెంబరు 07067ఎక్స్‌ప్రెస్ పునరుద్ధరించాలన్నారు. పూర్వరాజధాని కర్నూలు నగరం నుంచి కాకినాడ, కాకినాడ నుంచి కర్నూలు నగరం వరకు ఎక్స్‌ప్రెస్‌ను తక్షణమే పునరుద్ధరించాలన్నారు. ప్రస్తుతం నడుస్తున్న మహబుబ్‌నగర్-విశాఖపట్నం రైలునెంబరు 12862, విశాఖపట్నం మహబుబ్‌నగర్ రైలు నెంబరు 12861ని డోన్‌వరకు పొడిగించాలన్నారు. హుబ్లీ-నర్సాపురం ఎక్స్‌ప్రెస్ రైలు 17226, నర్సాపురం హుబ్లీ ఎక్స్‌ప్రెస్ రైలునెంబరు 17225ను పారిశ్రామిక పట్టణం బేతంచెర్లలో హాల్ట్ ఏర్పాటుచేయాలని, విశాఖపట్నం, తిరుపతి, కడప 18522/18521 రైలును నంద్యాల జిల్లా కేంద్రం వరకు కొనసాగించాలన్నారు. పాణ్యం రైల్వేస్టేషన్ బనగానపల్లె రోడ్డులో రైల్వే గేటును తొలగించి ప్లై ఓవర్ బ్రిడ్జి నిర్మించాలన్నారు. డోన్ రైల్వే జంక్షన్‌లో అన్ని ఫ్లాట్‌ఫారంలను కలుపుతూ వృద్ధులు, దివ్యాంగులకు ప్రయాణ సౌకర్యం కోసం లిఫ్టులురూపేన్ ఏర్పాటుచేసి రైల్వే ప్రయాణంలో వృద్ధులకు, జర్నలిస్టులకు ఇచ్చే రాయితీలను పునరుద్ధరించాలని, ఔరంగాబాద్-గుంటూరు, గుంటూరు ఔరంగాబాద్ 17254/17525 రైళ్లను బుగానపల్లి సిమెంటునగర్ వద్ద హాల్ట్ ఏర్పాటుచేయాలన్నారు. అన్ని డెమో రైళ్లలో టాయిలెట్ సౌకర్యం ఉండే విధంగా ఏర్పాటుచేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు డిమాండుచేశారు.

# శ్రీలక్ష్మీ నరసింహస్వామి సన్నిధిలో టిటిడి సభ్యులు



**మంత్రాలయం,మే 11,ప్రభాతవార్త:**
మండల పరిధిలోని మాధవరం గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీ నరసి ంహస్వామిని టిటిడి పాలక మాజీ సభ్యులు వై.సీతారామిరెడ్డి ఆదివారం దర్శించుకున్నారు.నరసింహస్వామి జయంతి సందర్భంగా స్వామివారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.అనంతరం వేదపండితులు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు.నరి ్స రెడ్డి సీతారామిరెడ్డిని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.వీరివెంట వైసిపి మడల అధ్యక్షులు భీంరెడ్డి,రిటైర్డ్ తహశిల్దార్ వర్మ,హరి,నారాయణరెడ్డి తదితరులు ఉన్నారు.

# గ్రంథాలయాలే నవీన దేవాలయాలు

**- గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ**



**పగిడ్యాల, మే 11,ప్రభాతవార్త :** గ్రంథాలయాలే నవీన దేవాలయాలనీ గ్రంథాయల అధికారిణి కె.మద్దమ్మ అన్నారు. స్థానిక గ్రంథాలయంలో ఆదివారం వేసవి పునశ్చరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర ్భగా గ్రంథాయల అధికారిణి మద్దమ్మ మాట్లాడుతూ గుడికి ప్రతిరోజు పోతాము, అలాగే గ్రంథాయానికి కూడా ప్రతిరోజు వచ్చి పుస్తకాలు పఠించి పఠనాశక్తిని పెంపొందించుకోవాలన్నారు. " ఏడువారాల నీతికథలలోని " పిల్లి మెడలోగంట "అనే కథను విద్యార్థుల చేత చదివించి దానిలోని బావమును విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు క్యారమ్స్, క్రికెట్ ఆటలు ఆడుకున్నారు. విద్యార్థులకు బిస్కెట్లు గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీపాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# జనసేన నాయకులను అభినందిస్తున్న మహిళలు

**నంద్యాల, మే 11, ప్రభాతవార్త ప్రతినిధి**





నంద్యాల పట్టణంలోని దేవనగర్‌కు కోడలుగా వచ్చిన లక్ష్మీదేవి అనే మహిళ చాలా సంవత్సరాలుగా ఆధార్‌కార్డు లభించకపోవడంతో ప్రభుత్వ పథకాలన్నీ కోల్పోవలసి వచ్చింది. మహిళ స్థానిక నాయకులు, కార్యాలయాల చుట్టూ తిరిగినా ఫలితం లేకుండ పోయింది. ఈ విషయంపై బాధిత మహిళ లక్ష్మీదేవి, వారి అత్త అచ్చమ్మలు మాట్లాడుతూ జనసేనపార్టీ నాయకులు రాచమడుగు చందు, సుందర్‌లకు విషయం తెలిపామన్నారు. వారు వెంటనే పరిష్కరించడంతో మహిళ చందు, సుందర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు రాచమడుగుచందు మాట్లాడుతూ బాధితమహిళలు కోడలు లక్ష్మీదేవి, అత్త అచ్చమ్మలు సమస్యను తమ దృష్టికి తెచ్చారన్నారు. సంబంధిత మహిళను వారి కుటుంబసభ్యులను హైదరాబాద్‌లోని యుఐడిఎఐ కేంద్ర ఆధార్‌సెంటరుకు తీసుకువెళ్లి అక్కడ మహిళ యొక్క సమాచారాన్ని ఇచ్చి ఎక్కడ లోపం లేకుండ తిరిగి ఆధార్‌కార్డును ఇప్పించామని చందు తెలిపారు. ఆధార్ కార్డు లేకపోవడం వల్ల ఆ మహిళకు ప్రభుత్వ పథకాలేవి లభించలేదన్నారు. ఇలాంటి సమస్యలతో పేదవారు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఎవరికి ఎలాంటి సహాయసహకారాలు కావాలన్నా జనసేన పార్టీ అండగా ఉంటుందని, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆశయ సిద్ధాంతాలను ముందుకు తీసుకుపోయేందుకు సిద్ధంగా ఉన్నామని రాచమడుగుచందు తెలిపారు.

# పగిడ్యాలలో వడదెబ్బసోకి ఇద్దరు అస్వస్థత



**పగిడ్యాల, మే 11,ప్రభాతవార్త :**
మండల కేంద్రమైన పగిడ్యాలలో ఆదివారం ఇద్దరికి వడదెబ్బసోకడంతో తీవ్ర అస్వస్థతకు గురికావడం జరిగింది. హుటాహుటీన చికిత్సనిమిత్తం స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి తరలించారు. దళిత కాలనీకి చెందిన రాము, అదేవిధంగా ఎంఈఓ కార్యాలయం సమీపంలో నివాసం వుంటున్న వరలక్ష్మి వడదెబ్బకు గురికావడం జరిగింది. రాము మిరపకాలు తెంచడానికి గుంటూరు జిల్లాకు వెళ్లారు. ఎండ తీవ్రతవల్ల వడదెబ్బసోకింది. దీంతో స్వగ్రామమైన పగిడ్యాలకు వచ్చారు. అస్వస్థతకు గురైన రామును అయన తల్లి ఉశేనమ్మ స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి తరలించారు. అదేవిధంగా వరలక్ష్మి ఇంటి ఆవరణంలో పనిచేస్తున్న నేపథ్యంలో వడదెబ్బకు గురికావడంతో ఆమె భర్త శ్రీనివాసరెడ్డి స్థానిక ఆరోగ్యకేంద్రానికి తరలించారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ అనిల్‌కుమార్ సూచనల మేరకు స్టాప్‌నర్సు కరుణమ్మ చికిత్సలు చేయడంతో ఇద్దరు కూడాను కోలుకోవడం జరిగింది. వారి ఇండ్లకు తరలివెళ్లారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ ఎండలు మండిపోతున్నాయనీ కావున ఎండలకు బయట ఎక్కువగా తిరగరాదన్నారు. ఉదయం 11గంటల నుండి సాయంత్రంవరకు తిరగరాదనీ, ఎండలో తిరగడం వల్ల కళ్లు ఎర్రగకావడం, శరీరం బలహీనపడటం,వాంతులు, విరేచనాలు రావడం జరుగుతుందన్నారు. ఎండకు శరీరం నుండి చమటపోతుందనీ, కావున ఓఆర్ఎస్ ద్రావణం ఒక ప్యాకెట్ ఒకలీటరు నీటిలో కలుపుకొని వేడిచేసిన నీటిని చల్లార్చితాగాలన్నారు. వడదెబ్బసోకినవారు చికిత్సనిమిత్తం ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి రావాలనీ చికిత్సచేసి పంపుతామనీ ప్రాథమిక ఆరోగ్యకేద్రం వైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్ తెలిపారు.

# వైభవంగా నల్లకాల్వ శ్రీ లక్ష్మినరసింహాస్వామి జయంతి ఉత్సవ వేడుకలు

**కమనీయంగా కళ్యాణ మహోత్సవం వేలాదిగా తరలి వచ్చిన భక్తజనం**
**అన్నదాన కార్యక్రమాలతో భక్తజనం**
**ప్రత్యేక పూజలో పాల్గొని స్వామివారి ఆశీర్వాదం కోసం తరలి వచ్చిన ప్రజలు**

**ఆత్మకూరు,మే11,ప్రభాతవార్త:** వైశాక శుద్ధ చతుర్దశి రోజున స్వాతి నక్షత్రయుక్త జయంతోత్సవ వేడుకల సందర్భంగా ఆదివారం మండల పరిధిలోని కరివేన గ్రామ సమీపంలో నల్లకాల్వ శ్రీ లక్ష్మినరసింహాస్వామి జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేద పండితులు వెంకటరమణ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమనీయంగా కల్యాణ మహోత్సవం నిర్వహించారు. వైభవపేతంగా స్వామివారి జయంతిని పురష్కరించుకున్న సందర్భంగా అర్చకులు, వేత పండితులు, లక్ష్మి సమేత నరసింహస్వామికి పంక్షామృత అభిషేకం విశేష అలంకరణ ప్రత్యేక అర్చనలు హారతులు పూజుల నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలోని లక్ష్మి నరసింహాస్వామి మహోత్సవం మండపంలో ఘనంగా కమనీయంగా నిర్వహించారు. స్వామి వారు ఉత్సహం





సందర్భంగా దర్శన బాగ్యం కోసం ఆత్మకూరు మండల పరిదిలోని పరిసర ప్రాంతాల నుంచి భక్తులు వేలాది సంఖ్యలో తరలి వచ్చారు. దీంతో ఆలయ ప్రాంగణ భక్తజనంతో కళకళలాడింది. ఆలయ నిర్వహన కమిటి ముందస్తు ఏర్పాటు చేసి భక్తులకు అన్నదాన ప్రసరణ సేవ కార్యక్రమాలు చేపట్టారు.

# ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి



**దేవనకొండ, మే11, ప్రభాతవార్త;** ఈనెల 15వ తేదీ నుంచి 18వ తేదీ వరకు తిరుపతిలో జరిగే ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దిలేటిశెట్టి యువతకు పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని నల్లచెలిమల గ్రామ ఏఐవైఎఫ్ నూతనశాఖ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించడంలో నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు. సకాలంలో నోటిఫికేషన్లు విడుదల చేయక ఖాళీలను భర్తీ చేయక కాలయపాన చేస్తుందన్నారు. నిరుద్యోగ యువత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో నాయకులు శివ, పెద్దరంగన్న, మహేష్, నరసింహుడు, నాగరాజు, బజారి, నరసారావు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం....

**- 25 యేళ్ల తర్వాత ఒక్కచోటుకు చేరుకున్న పూర్వ విద్యార్థులు**
**- అలనాటి జ్ఞాపకాలను నెమరేసుకున్న పూర్వ విద్యార్థులు**
**- చదువుకున్న పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తాం**




**గడివేముల, మే11, ప్రభాతవార్త;** ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి ఇక్కడే కలిశాము... చదువులమ్మ చెట్టు నీడలో అంటూ ఓ సినీ గేయ కవి పాడిన పాట అక్షరసత్యం. వివరాల్లోకి వెళితే... మండలకేంద్రమైన గడివేములలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కలిసి చదువుకున్న 1996-2000 బ్యాచ్ పూర్వ విద్యారు ్థలు



ఆదివారం స్థానిక పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి జిల్లల పరిషత్ ఉన్నత పాఠశాల వేదికయ్యింది. రెండున్నర దశాబ్దాల తర్వాత చిన్ననాటి స్నేహితులను కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. తోటి మిత్రులను ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో జరిగిన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఆనాటి గురువులైన షంషీర్‌మియ్య, వెంకటచెన్నప్ప, శివారెడ్డి, జయమ్మ, వెంకటేశ్వర్లు, రమణ, సర్దార్‌హుసేన్, నాగేశ్వరరావు, గోవర్ధనగిరి, సుబ్బరామయ్య, సుంకన్న, ప్రసాద్, పిచ్చిరెడ్డి ఉపాధ్యాయులను పూలమాలలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు పూర్వపు విద్యారు ్థలు మాట్లాడుతూ ఇన్ని సంవత్సరాల తర్వాత చిన్ననాటి స్నేహితులమంతా ఒకేచోట కలవడం తమకెంతో సంతోషంగా ఉందన్నారు. చదువుకున్న పాఠశాల అభివృద్ధికి, పేద విద్యార్థుల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. అనంతరం పూర్వపు విద్యార్థులు గ్రూప్ ఫోటోలు దిగి సహపంక్తి భోజనాలు చేశారు.

# వీర మరణం పొందిన జవాన్లకు ఘన నివాళులు



**దేవనకొండ, మే11, ప్రభాతవార్త;**
పాకిస్తాన్, భారత్ యుద్ధంలో వీర మరణం పొందిన మురళీనాయక్, సచిన్‌యాదవ్‌లకు ఘన నివాళులు అర్పించారు. ఈ మేరకు ఆదివారం దేవనకొండలోని గ్రామ పంచాయతీ ఆవరణలో మాజీ సైనికులు, యువకులు, వివిధ రాజయ పార్టీల నాయకులు, గ్రామపెద్దల ఆధ్వర్యంలో వీర మరణం పొందిన జవాన్ల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉగ్రవాదుల దాడులను తిప్పికొడుతూ ఇండియన్ ఆర్మీ చేసిన కృషి అభినందనీయమన్నారు. ఈ యుద్ధంలో పాకిస్థాన్ ఉగ్రవాదుల చేతిలో భారత జవాన్లు మురళీనాయక్, సచిన్‌యాదవ్‌లు మృతిచెందడం బాధాకరమన్నారు. వారి సేవలు మరువలేనివన్నారు. వారి ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# మంత్రాలయంలో పోలీసుల ఆకస్మిక తనిఖీలు



**మంత్రాలయం,మే 11,ప్రభాతవార్త:**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో ఆదివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు మంత్రాలయం ఎస్ఐ శివాంజిల్ విలేకరులకు తెలిపారు.జిల్లా ఉన్నతాధికాల ఆదేశాల మేరకు ఈ తనిఖీలు చేపట్టినట్లు వెల్లడించారు.ఇందులో భాగంగా స్థానిక ఆర్‌టిసి బస్టాండ్‌లో ఉన్న బసు ్సలు,బసు ్సలో ప్రయాణిస్తున్న ప్రయాణికులు,ప్రయాణికుల బ్యాగులు,డార్మిటరీలు తనిఖీలు చేశామన్నారు.అదేవిధంగా ప్రైవేట్ లాడ్జలలోని గదులను కూడా చెకింగ్ చేశామన్నారు.భక్తుల బ్యాగులను విస్తృతంగా తనిఖీలు చేశామన్నారు.మంత్రాలయంలో ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే సహించేది లేదన్నారు.మంత్రాలయం పవిత్రతను కాపాడాలి ్సన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు.

# అపూర్వసమ్మేళనం



**చాగలమర్రి, మే 11, ప్రభాతవార్త :** మండలకేంద్రమైన చాగలమర్రిలోని ఆర్‌సిఎం ఉన్నతపాఠశాలలో 1999-2000లో పదవతరగతి చదివిన పూర్వవిద్యారు ్థల సమ్మేళనం ఆదివారం ఉల్లాసంగా సాగింది. దాదాపు 25సంవ్సరాల తర్వాత ఒక వేదికపై చేరిన చిన్ననాటి మిత్రులు ఒకరినొకరు పలుకరించుకుంటూ సంతోషంగా గడిపారు. పాతజ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, కర్నూలు, కడప, అనంతపురం, తదితర ప్రాంతాలో స్థిరపడిన 50మంది పూర్వవిద్యార్థులు యోగక్షేమాలు తెలుసుకుని ఉల్లాసంగా గడిపారు. అనంంతరం విద్యాబుద్దులు నేర్పిన అప్పటి గురువులు ప్రదానోపాధ్యాయులు భాస్కరరెడ్డి, ఉపాధ్యాయులు జోజిరెడ్డి, మౌలాలి, ఆంథోనమ్మ, చంద్రశేఖరరెడ్డి, చంద్రశేఖర్, రాజ్‌కుమార్‌రెడ్డి, సుందరయ్య, పూర్వవిద్యార్థులు సన్మానించి ఆశీర్వాదాలు తీసుకున్నారు. అనంతరం దివంగతులైన ఉపాధ్యాయులు సరేష్వర్మ, నారాయణమ్మ, విద్యార్థులు స్వాతి, మీనాకుమారి, లక్ష్మిరెడ్డి, బయన్నల ఆత్మకు శాంతి కలగాలని రెండునిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు.

ఘనంగా ప్రారంభమైన లక్ష్మి చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు
- బ్రహ్మోత్సవాల్లో భాగంగా పుట్టమన్ను సేకరణ
- పెద్ద ఎత్తున పాల్గొన్న గడివేముల గ్రామ ప్రజలు

ఫోటో నం. 11 గడివేముల 02, 02ఏ. పాల్గొన్న భక్తులు, పురోహితులు

గడివేముల, మే11, ప్రభాతవార్త; మండలకేంద్రమైన గడివేములలోని శ్రీ లక్ష్మి చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారంనాడు ఘనంగా ప్రారంభమయ్యాయి. గ్రామపెద్దలు మరియు ప్రజలు, మహిళలు, యువతీ, యువకులు అందరూ కలిసి బ్రహ్మోత్సవాల్లో భాగంగా పుట్టమన్ను తీసుకొచ్చే కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్చకులు శ్రీకాంత్, హేమకేశవయ్యలు గడివేముల పోలీస్‌స్టేషన్ వద్ద ఉన్న పుట్ట దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పుట్టమన్ను సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్రహ్మోత్సవాలు మొదలైనట్లు అర్చకులు తెలిపారు. అనంతరం లక్ష్మి చెన్నకేశవస్వామి ఆలయం వద్ద విశ్వక్సేన పూజ, వాసుదేవ పుణ్యావచనం, రక్షాబంధం, అంకురార్పణ, కలశ స్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మహా మంగళహారతి ఇచ్చి తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం గావించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# క్రీడలకు ప్రోత్సాహం అందిస్తామన్న పత్తిపాడు ఎంఎల్ఏ బూర్ల రామాంజనేయులు

**- బిజెఆర్ పబ్లిక్ స్కూల్ ఆధ్వర్యంలో ముగిసిన క్రికెట్ టోర్నమెంట్**
**- విజేతలుగా నిలిచిన విన్నర్ జట్టుకు రూ.30116,రన్నర్ జట్టుకు రూ.20,116**

**ఆలూరు రూరల్, మే 11, ప్రభాతవార్త**

క్రీడలకు ప్రోత్సాహం అందిస్తామని విశ్రాంత ఐఎస్, గుంటూరు జిల్లా పత్తిపాడు ఎంఎల్ఏ బూర్లరామాంజినేయులు అన్నారు. ఆదివారం ఆలూరు జూనియర్ కళాశాల మైదానంలో బిజెఆర్ పబ్లిక్‌స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన తాలుకా స్థాయి క్రికెట్ టోర్నమెంటు నిర్వహించారు. విన్నర్‌గా నిలిచిన రాక్‌స్టార్ టీంనకు రరూ.30,116, రన్నర్‌గా నిలిచిన రెడ్‌వింగ్స్ టీంనకు రూ.20,116తో పాటు కప్‌లను ఎంఎల్ఏ అందించారు. ఈ సందర్భంగా బూర్లరామాంజినేయులు మాట్లాడుతూ వెనుకబడిన ఆలూరు ప్రాంతంలో క్రీడలపై ఆసక్తి చూపడం హర్షణీయమన్నారు. చదువులతో పాటు క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు. అందుకు తన వంతు సంపూర్ణసహకారం అందిస్తానని ప్రకటించారు. విద్యాపరంగా మరింత అభివృద్ధి చెందేందుకు బిజెఆర్‌స్కూల్ దోహదపడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రవి, నిర్వాహకులు త్యాగరాజు, పవన్, రాము, రామక్రిష్ణ, సుందర , కెప్టెన్‌లు సునీల్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



# ఈశ్వరా..నీ భూమికి దిక్కు ఎవరయ్యా..!?

: దౌర్జన్యకారులంటే ఆదిదేవుడికి కూడా భయమేనా?
: నీవు దేవుడవు కదా స్వామి నీభూమికే రక్ష ణలేకుంటే..?మరి మా?
: మమ్ములను కూడా బేదిరిస్తున్నారంటున్న భూగర్భశాఖాదికారులు?
: నీ భూమిని మీరు కాపాడుకోరా..?స్వామి..!





**నంద్యాల, మే 10,ప్రభాతవార్తప్రతినిధి**
మనుషులకు కష్టము వస్తే దేవుడికి మొర పెట్టుకుంటాము. మా కష్టాలను తీర్చుస్వామి అంటు ఇష్టదైవములకు మ్రొక్కుకుని అదితీరగనే కుటుంబ సమేతముగా వెల్లి మ్రొక్కులు తీర్చుకుంటారు. కాని ఇక్కడేకంగా ఈశ్వరునికే కష్టము వస్తే ఇక మనుషులు ఎవరికి చెపుకోవాలి.మనుషులను సృష్టించేది దేవుళ్లు కాని వారి దెబ్బకు దేవుళ్లు కూడా ఏమి చెయ్యలేక మిన్నకుంటున్నారు. దౌర్జ న్యకారులను చూస్తే అదిదేవుడైన ఈశ్వరుడు కూడా పరార్ అవుతున్న సంఘటన పలుకూరులో చోటు చేసుకుంటుంది. వివరాలోకి వెళ్లితే నంద్యాల జిల్లా బనగానపల్లె నియోజక వర్గంలోని పలుకూరు గ్రామంలో రామేశ్వర అలయం ఉంది. ఈ అలయానికి పూజలు చేసే పూజారుల జీవనము కోసం పూర్వికులు సర్వే నెంబరు 308లో కొంత మేర భూమిని కేటాయిం చారు. దానిని సాగు చేసుకుంటు స్వామికి ద్వీప దూప నైవేద్యము ఏర్పాటు చేయాలని వాటిని వారికి కేటాయించారు. అది అదినుండి నేటి వరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న తంతు కాని ఇక్కడ పలుకూరు లో రామేశ్వర అలయంకు కేటాయించిన భూమి అక్కడ ఉన్న కొంత మంది దౌర్జన్యకారులు ఏకంగా అక్రమించుకుని నాపరాయిని వెలికి తీసి కోట్లు గడిస్తున్నారు. అక్కడ నాపరాయిని ఉత్పత్తి చేస్తు రోజుకు లక్షలాది రూపాయలు సొమ్ముచేసుకుంటు న్నారు. ఈవిషయాని నంద్యాల కలెక్టరు కార్యాలయంలో పిర్యాదుల విభాగములో అర్జి ఇవ్వడము కూడా జరిగింది దీనితో కలెక్టరు అదేశాల మేరకుకొద్ది రోజులు నాపరాయి ఉత ్పత్తిని నిలిపివేశారు.అలాగే ఇక్కడ జరుగుతున్న తంతును అన్నిపత్రికలు పతాక శీర్షికలో ప్రచురించారు.పత్రికల్లో వచ్చిన రెండుమూడు రోజులు మాత్రము అక్కడ ఎలాంటి త్రవ్వకాలు ఉండవు నాల్గవ రోజున యదామామూలుగా ఉత్పత్తిని కొనసాగిస్తున్నారు.ఈవిషయంలో మేనింగ్ శాఖ పలుమార్లు అక్కడికి వెళ్లి నిలిపి వేయాలని ప్రయత్నించగా వారిని కూడా బెదిరించినట్లు తెలుస్తోంది.మనుషులకు భయపడకుండా అటు దేవుడికి భయ పడకుంటే మరి దేవుడు తన బాదను ఎవరికి చెప్పుకోవాలో అర్థము కాని స్థితిలో అది దేవుడైన ఈశ్వరుడు ఉన్నాడని చెప్పక తప్పదు.ఇన్ని కోట్లు మైనింగ్ బయటకు తీస్తున్నా అశాఖ ఎందుకు మిన్నకుంటుందని అసలు వారు దాడులు చేస్తున్నారా? లేక అక్రమణదారులతో వారు కుమ్మకైనారా? వారికి అక్రమణదారులనుండి మామూల్లు అందుతున్నాయా లేక ఏకంగా అందులో వాటాదారులుగా ఉన్నారా.అనే అనుమానాలు అక్కడి ప్రజలను పట్టిపీడిస్తున్నాయి.కోట్లకు అదిపతి, అయిన కర్నాటకు చెందిన ఒక శాసన సభ్యుడైన గాలి జనార్ధనరెడ్డిని పట్టు కుని మైనింగ్ శాఖ జైలుకు పంపింది కూడా అలాగే అయనను కోర్టులో హజరు పరచారు చివరకు 7సంవత్సరాలు శిక్షకూడా పడింది. అంతటి వ్యక్తిని అరెస్టు చేసిన శిక్ష వేయించిన మైనింగ్ శాఖకు పలుకూరులో ఉన్న అక్రమణదారులు ఒక లెక్క ఇక్కడ జరుతున్న తంతు చూస్తే ఎవరివాటా వారికి అందుతు న్నట్లు సమాచారము. ఒక వైపు పోలీసులు, మరొక వైపు రెవెన్యు, మరొక వైపు మైనింగ్ శాఖకు ముచ్చటగా మూడు శాఖలకు తెలిపే ఈశ్వరుని భూమి అక్రమణ అవుతున్నట్టు తెలుస్తోంది. ఇక వారి నుండి తన భూమిని ఈశ్వరుడే కాపాడుకోవాల్సి వ వస్తోంది,

**ఈడి వివరణ :**
పలుకూరులో జరుగుతున్న తంతు గురించిన బనగానపల్లె మైనింగ్ శాఖాదికారి రాజగోపాల్‌ను ప్రబాతవార్తప్రతినిధి వివరణ కోరగా అక్కడ మాకే రక్షణ లేదని,రెవెన్యు అదికారులతో కలిసి అక్రమణదారులకు నోటీసులు పంపుతామని చెప్పారు

# ఇరుకురోడ్లతో.. ట్రాఫిక్ అంతరాయం..!



: ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వ అంబులెన్సు డ్రైవర్లు

**రుద్రవరం, మే 11, ప్రభాతవార్త**
మండలకేంద్రంలోని ప్రధాన ఆర్అండ్‌బి రహదారి ఇరుకుగా ఉండటంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది. దీంతో రోగుల ఆరోగ్యం కాపాడాల్సిన అంబులెన్సు డ్రైవర్లు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నుంచి రోగులకు అత్యవసర పరిస్థితుల్లో మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వ అంబు లెన్సు ద్వారా నంద్యాల, కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించాల్సి ఉంటుంది. ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నుంచి బయలుదేరుతున్న అంబులెన్సుకు ప్రధానరహదారిలోనే అమ్మవారిశాల సెంటర్‌మీదుగా పెద్దమ్మబయలు, పడమటివీధి చివరివరకు అడుగడుగునా వాహనాల అంతరాయం ఏర్పడుతుండటంతో అంబులెను ్స డ్రైవర్లు రోగులను సకాలంలో నంద్యాల, కర్నూలు ఆసుపత్రులకు తరలించేందుకు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలో ఇరుకురోడ్లతో వాహనాల ట్రాఫిక్ జాం అవుతుండటంతో సకాలంలో ఆసుపత్రులకు చేరలేకపోతున్నామని రోగులు, ప్రజలు వాపోతున్నారు. ఇలాగే ఇరుకురోడ్లలో భారీవాహనాలు, పంటకోతమిషన్లు, ట్రిప్పర్లు ఎదురెదురుగా రావడంతో ట్రాఫిక్‌జామ్ అవడం వలన వాహనదారులతో పాటు ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. గతంలో గ్రామంలోని ప్రధాన రహదారిని వెడల్పు పనులు చేపట్టేందుకు ముందుకు వచ్చి పనులను చేపట ్టలేకపోవడంతో రహదారి వెడల్పు నేటికి నోచుకోలేదు. ప్రభుత్వాలు మారుతున్నా మండలకేంద్రంలోని ప్రధాన రహదారి రోజురోజుకు ఇరుకు అవుతుందే తప్ప వెడల్పు చేసే మహానుభావులు, పాలకులు కనుచూపుమేర కనిపించడం లేదు. ఇరుకురోడ్లతో వాహనాల ట్రాఫిక్ జామ్ వలన పలుమార్లు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. గ్రామస్తులు మాత్రం రోడ్డు వెడల్పు చేస్తే బాగుంటుదని, ప్రమాదాలు కూడ చోటుచేసుకునే అవకాశం ఉండదని సూచిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు, పాలకులు స్పందించి గ్రామంలోని ప్రధాన రహదారిని వెడలు ్ప చేసే చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని పలువురు కోరుతున్నారు.





## శ్రీ రాఘవేంద్రస్వామి సన్నిధిలో కన్నడ హీరో..



**మంత్రాలయం,మే 11,ప్రభాతవార్త:**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థమై కన్నడ సినీహీరో,ప్రజాకీయ పార్టీ అధ్యక్షులు ఉపేంద్ర,నటి తార ఆదివారం మంత్రాలయం విచ్చేశారు.వీరికి శ్రీమఠం అధికారులు సాంప్రదాయబద్దంగా స్వాగతం పలికారు. శ్రీమఠం ఆనవాయితీ ప్రకారం ముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకొని మంగళ హారతులిచ్చారు.అనంతరం శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.శ్రీమఠం ప్రాకారంలో తిరుగుతూ మొక్కులు తీర్చుకున్నారు.వీరికి శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు శ్రీ రాఘవేంద్రస్వామి మొమెంటో,ఫల,పుష్ప,మంత్రాక్షితలతో ఆశీర్వదించారు.

## తెదేపా కార్యకర్త అనారోగ్యంతో మృతి

**వెల్దుర్తి,మే11,ప్రభాతవార్త :**



వెల్దుర్తి పట్టణానికి చెందిన తెదేపా కార్యకర్త బోయ సూర్యప్రకాష్ నాయుడు(39) అనారోగ్యంతో కోలుకోలేక కర్నూలులోని సహస్ర ప్రైవేట్ వైద్యశాలలో మృతిచెందాడు. ఇతను గత 4 రోజులుగా లివర్ సమస్య, పసిరికలతో బాధపడుతూ కర్నూలోని ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతూ ఆదివారం మరణించాడు.ఈ విషయం తెలుసుకున్న మండల తెలుగు యువత అధ్యక్షులు సుధాకర్‌గౌడ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి మృతదేహాన్ని కర్నూలు నుంచి స్వగ్రామమైన వెల్దుర్తికి తరలించేందుకు చర్యలు తీసుకున్నారు.ఈ సందర్భంగా సుధాకర్‌గౌడ్ మాట్లాడుతూ తెదేపా పార్టీ అభివృద్ ్ధికి కష్టపడి పనిచేసే కార్యకర్త అకాలమృతి పార్టీకి తీరనిలోటన్నారు.సోమవారం నిర్వహించే అంత్యక్రియలకు మండలంలోని తెదేపా ప్రముఖ నాయకులు హాజరవుతారన్నారు.ఆ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందన్నారు.మృతునికి భార్య సుహాసిని,ఒక కుమారుడు,ఒక కుమార్తె ఉన్నారు.

## ప్రమాదవశాత్తు వరిగడ్డి ట్రాక్టర్‌కు మంటలు..

– వరిగడ్డి లోడుతో వెళ్తుండగా విద్యుత్ తీగలు తగిలి చెలరేగిన మంటలు



**గడివేముల, మే11, ప్రభాతవార్త;**
మండలంలోని పెసరవాయి గ్రామంలో ఆదివారం వరిగడ్డి లోడుతో వెళ్తున్న ట్రాక్టర్‌కు విద్యుత్ తీగలు తగలడంతో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. ఈ ప్రమాదంలో వరిగడ్డి మొత్తం కాలిపోయింది. రైతు పెసల జమ్ములుకు చెందిన వరిగడ్డిని ట్రాక్టర్‌లో లోడు చేసుకుని తీసుకొస్తుండగా గ్రామంలోని చర్చి సమీపంలో విద్యుత్ తీగలు తాకడంతో మంటలు చెలరేగాయని చెప్పారు. పశువుల కోసం తెచ్చిన గ్రాసం కాలి బూడిద కావడంతో రైతు కంటతడి పెట్టుకున్నాడు. వరిగడ్డి కాలిపోవడంతో ఆర్థికంగా నష్టపోయానని వాపోయాడు.



# ఊర్లో అపరిశుభ్రత అధికారులకు.. కనపడట్లేదా..!

**ఆదోని రూరల్ మే 11 ప్రభాతవార్త:**



ఊర్లో అపరిశుభ్రత అధికారులకు కనపడుటలేదని రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి మరియు టిడిపి మాజీ ఇంచార్జ్ గుడిసె అది కృష్ణమ్మ న్నారు ఆదివారం మండల పరిధిలోని సలకాలకొండ గ్రామంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం గుడిసె కృష్ణమ్మ సేవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సలాకలకొండ గ్రామంలో నీటి సమస్యపై ఎమ్మెల్యే సాక్షాత్తు అసెంబ్లీలో ప్రస్తావిచ్చిన గ్రామంలో నీటి సమస్య మాత్రం పరిష్కారం కాలేదని దీనికి అధికారం నిర్లక్ష్యమే కారణమని ఆమె అన్నారు. ముందుగా గ్రామంలోని అపరిశుభ్రంగా ఉన్న స్థలాలను గుడిసె కృష్ణమ్మ సేవా సంస్థ ఆధ్వర్యంలో శుభ్రపరిచారు. మన పరిసరాలు శుభ్రంగా ఉంటే గ్రామం రాష్ట్రం దేశం మొత్తం పరిశుభ్రంగా ఉంటుందని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో కపటి మాజీ సర్పంచ్ మాధవ్. బైచిగేరి ఓంకార్. సలకలకొండ గ్రామ నాయకులు సీతారాం ఈరన్న శంకరన్న మునియప్ప పూజారి వెంకటరాముడు కాసిం కనేకల్ లక్ష్మణ కపటి మహాదేవ్ ఈరన్న సుంకన్న ఎంకప్ప సవారప్ప తిమ్మప్ప రాఘవరెడ్డి భరత్ కుమార్ ఎల్బీ స్టేట్ వెంకట్ నారాయణ చిట్టి బసవరాజ్ మండగిరి బాబురావు పాండవగల్లు ఆల్లప్ప మల్లికార్జున రామంజి మాంత్రిక వెంకటేష్ టిడిపి నాయకులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ని దర్శించుకున్న నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి..



**మిడుతూరు మే 11 ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన మిడుతూరు లో వెలిసిన దేవాలయమైన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి తిరుణాల సందర్భంగా కళ్యాణ మహోత్సవం జరిగింది. ఉదయం స్వామి అమ్మవార్ల కళ్యాణం భక్తుల మధ్య జరిగింది. అనంతరం నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి. మిడుతూరు గ్రామం కు కు టిడిపి నాయకులు చంద్ర రెడ్డి,, బన్నూరు రవి కుమార్ రెడ్డి ఆమెకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎంపీ స్థానిక దేవాలయాన్ని అంటే శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి అమ్మవార్లను దర్శించుకొని ఆమె ఆశీర్వాదాన్ని పొందారు. అక్కడినుండి టిడిపి నాయకులు తువ్వా భగీరథ రెడ్డి, జలకనూరు స్వామి రెడ్డిలు ఆహ్వానం మేరకు ఆమె దువ్వా ఇంటికి చేరుకోగా, అదేవిధంగా మాజీ సర్పంచ్ పెద్ద మల్లారెడ్డి ఇంటికి టిడిపి నాయకులు అయ్యప్ప రెడ్డి ఆహ్వానం మేరకు చేరుకున్నారు. అనంతరం అక్కడి నుండి ఎంపీ శబరి టిడిపి నాయకులు చంద్ర రెడ్డి ఇంటికి చేరుకొని వారి కుటుంబీకులతో ఎంపీ కొద్దిసేపు గడిపారు. అక్కడి నుండి ఎంపీ గారు పూల మోలాలి అనే చిరు వ్యాపారస్తుని ఇంటికి చేరుకొని వారి కుటుంబీకులతో మాట్లాడారు. అదేవిధంగా 14వ తేదీన పైపాలెం పరిధిలో జరిగే సోలార్ పనులపై ఒక నిర్ణయం తీసుకుంటామని ఎంపీ అన్నారు

## రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌ను కలిసిన ఏపీ మార్క్‌ఫెడ్ డైరెక్టర్



**వెలుగోడు, మే 11, ప్రభాతవార్తః**
టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఏపీ మార్క్‌ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డిని కలుసుకున్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా ఉన్న తులసిరెడ్డిని టిడిపి అదిష్టానం మడకశిర నియోజకవర్గానికి పరిశీలకులుగా నియమించింది. ఆ ఎన్నికల్లో కూటమి నుంచి టిడిపి అభ్యర్థిగా పార్టీ అదిష్టానం పయ్యావుల కేశవ్‌ను ఎన్నికల బరిలో దించింది. దీంతో అప్పటి ఎన్నికలోల పార్టీ పరిశీలకులుగా బాధ్యతలు తీసుకున్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి తాతిరెడ్డి తులసిరెడ్డి పార్టీ తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా పూర్తిచేసి పయ్యావుల కేశవ్ విజయంలో కీలకపాత్ర పోషించారు. దీంతో టిడిపి అదినేత చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వ తరుపున తులసిరెడ్డిని ఏపీ మార్క్‌ఫెడ్ డైరెక్టర్‌గా నియమించింది. ఆదివారం మంత్రి పయ్యావుల కేశవ్ ఎమ్మెలే ్య బుడ్డా రాజశేఖర్‌రెడ్డిని కలుసుకున్న తులసిరెడ్డి ఎన్ కొత్తపల్లెలో ఈనెల 12, 13తేదిల్లో జరగనున్న శ్రీభూదేవి సమేత చెన్నవకేశవస్వామి ఆలయ మూడవ వార్షికోత ్సవానికి ఆహ్వానించారు. ఈమేరకు ఇద్దరికి తులసిరెడ్డి ఆహ్వానపత్రికి అందజేశారు.

## నిబంధనలు అతిక్రమిస్తే కఠినచర్యలు

– రు ద్రవరం ఎస్ఐ వరప్రసాద్ హెచ్చరిక



**రుద్రవరం, మే 11, ప్రభాతవార్త**
వాహనదారులు నిబంధనలు అతిక్రమించి వాహనాలు నడిపితే కఠినచర్యలు తీసుకుంటామని రుద్రవరం ఎస్ఐ వరప్రసాద్ హెచ్చరించారు. ఆదివారం మండలంలోని రెడ్డిపల్లె వద్ద ఎస్ఐ వాహనాలు తనిఖీ చేశారు. సరైన పత్రాలు లేని వాహనాలు, ట్రిపుల్ రైడింగ్ చేస్తున్న వారికి జరిమానా విధించారు. వాహనదారులు తప్పనిసరిగా లైసెన్సును కలిగి ఉండాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠినంగా వ ్యవహరిస్తామన్నారు. పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దన్నారు. పిల్లలకు వాహనాలు ఇచ్చి ప్రమాదాలు జరిగితే తల్లిదండ్రులే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. రోడ్డు భద్రతా నియమాలు పాటించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని ఎస్ఐ సూచిచారు.

# శాంతిభద్రతల కోసం కార్డెన్‌సర్చ్



**బండిఆత్మకూరు, మే 11, ప్రభాతవార్తః**
శాంతి భద్రతల పరిరక్షణ కోసమే కార్డెన్‌సర్చ్ నిర్వహించినట్లు బండిఆత్మకూరు ఎస్ఐ జగన్‌మోహన్ తెలిపారు. మండల పరిధిలోని బి కోడురు గ్రామంలో ఆదివారం తెల్లవారుజామున కార్డన్‌సర్చె ద్వారా ఎస్ఐ జగన్‌మోహన్, మహనంది ఎస్ఐ రాంమోహన్, గోస్పాడు ఎస్ఐ వెంకప్రసాద్, 20 మంది సిబ్బందితో బృందాలుగా ఏర్పడి ప్రతి ఇంటిని తనిఖీ నిర్వహించి శాంతి భద్రతల పరిరక్షణకు పలు సూచనలు చేశారు. ఈసందర ్భంగా ఎస్ఐలు మాట్లాడుతూ గ్రామాల్లో శాంతిభద్రతల కోసం జిల్లా ఎస్పీ అధిరాజ్‌సింగ్, ఏఎస్పీ మందజావలి అదేశాల మేరకు కార్డన్ సర్చ్ నిర్వహించినట్లు తెలిపారు. గ్రామాల్లో అనుమానిత వ్యక్తులు కనిపిస్తే ప్రజలు పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. సరైన పత్రాలు లేని 6 ద్విచక్ర వాహనాలను, 10 క్వార్టర్ బాటిల్స్ సా ్వధీనం చేసుకున్నామన్నారు. గ్రామాల్లో ఎలాంటి అల్లర్లు జరగకుండా శాంతియుతంగా ఐక్యమత్యంతో జీవించాలని సమస్య ఉంటే పోలీసులకు తెలియజేయాలన్నారు. ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు బాల్య వివాహాలు, మహిళలపై జరుగుతున్ననేరాలపై అ ప్రమత్తంగా ఉండాలని ప్రజలకు అవగాహన కలి ్పంచారు. ఏవరైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్డెన్‌సర్చ్ అపరేషన్లు నిరంతరం కొనసాగుతాయన్నారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో వైసీపీ కార్యకర్త మృతి



**దేవనకొండ, మే11, ప్రభాతవార్త;**
మండలంలోని గుడిమిరాళ్ల గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త భాస్కర్(40) గుండెపోటుకు గురై మృతిచెందిన ఘటన చోటు చేసుకుంది. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మృతునికి ఆదివారం ఉదయం ఇంటి వద్ద ఛాతిలో ఆకస్మికంగా నొప్పి వచ్చి అపస్మారక స్థితికి చేరాడు. ఇది గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్య పరీఓల నిమిత్తం తీసుకొచ్చారు. పరీక్షలు చేసిన వైద్య సిబ్బంది అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబాన్ని పోషించే పెద్ద దిక్కును కోల్పోవడంతో ఆ కుటుంబ సభ్యులు బోరుమని విలపించారు. ఈ విషయం తెలుసుకున్న ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి, జెడ్పీటీసీ కిట్టు బాధితా కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సోదరుడు గుమ్మనూరు శ్రీనివాసులు, కప్పట్రాళ్ల మల్లికార్జున, కరివేముల వీరేష్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## మోటార్ సైకిల్, బస్సు ఢీకొని వ్యక్తులకు గాయాలు



**కొలిమిగుండ్ల, మే 11, ప్రభాతవార్తః**
కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాల వద్ద మోటార్ సైకిల్‌పై కనకాద్రి పల్లె గ్రామానికి మౌలి సుభాన్ అనే వ్యక్తి మరో వ్యక్తితో కలిసి కనకాద్రిపల్లె నుండి కొలిమిగుండ్లకు వస్తుండగా కొలిమిగుండ్ల వైపు నుండి కనకాద్రిపల్లె వైపు వెళ్తున్న బోలేరో అతివేగంగా అజాగ్రత్తగా వచ్చి మోటార్ సైకిల్‌ను తాడిపత్రి వైపు నుంచి వస్తున్న జమ్ములమడుగు డిపోకు చెందిన ఆర్టీసి బస్సును ఢీకొనగా మోటార్‌సైకిల్ వస్తున్న వద్ద విజయ్ అచారికి మరియు బోలేరోలో ఉన్న నలుగురు తీవ్రంగా గాయపడినట్లు ఆదివారం దూదేకుల మౌలి సుభాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి విచారిస్తున్నట్లు సిఐ ఎం రమేష్ బాబు తెలిపారు.

## కనకాద్రిపల్లెలో ఉరివేసుకొని వ్యక్తి మృతి

**కొలిమగుండ్ల, మే 11, ప్రభాతవార్తః** కొలిమిగుండ్ల మండల పరిధిలోని కనకాద్రిపల్లె గ్రామానికి చెందిన పుచ్చ తిరుమల్‌రెడ్డి (45) అనే వ్యక్తి బండల ఫ్యాక్టరీ మరియు బండల వ్యాపారం సరిగా నడవకపోవడంతో అప్పులు ఎక్కువై జీవితంపై విరక్తి చెందిన శనివారం తెల్లవారుజాము తన ఇంటిలోని సీలింగ్ ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకోనగా ఇంటిలోని కనుక్కొని తాడిప త్రి ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్ళగా అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స చేస్తుండగా కోలుకోలేక శనివారం అర్ధరాత్రి చనిపోయినట్లు మృతుని భార్య సత్య అనుసూయ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకొని విచారణ చేస్తున్నట్లు కొలిమిగుండ్ల సిఐ రమేష్‌బాబు తెలిపారు.

## నేడు నగరపాలకలో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ

**కర్నూలు మున్సిపల్, మే 11, ప్రభాతవార్తః**



నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ యస్ రవీంద్రబాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 గంటల నుండి కార్యక్రమం ప్రారంభం అవుతుందని అన్నివిభాగాల అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. నగరపరిధిలోని ప్రజలకు తమ కాలనీల్లో ఏమైనా స్థానిక సమస్యలుంటే లిఖీతపూర్వకంగా ఫీర్యాదు చేయవచ్చని సూచించారు. సమస్యను నిరే ్ధశిత గడువులోపు పరిష్కారం లభిస్తుందని సమస్య పరిష్కార స్థితిని ఎప్పటికప్పుడు హెచ్‌టిటిపిఎస్//మీకోసం.ఏపీ.జీఓవి.ఇన్ నందు చూడవచ్చని పేర్కొన్నారు. నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.